కల్పవృక్ష వాహనంపై శ్రీ రాజమన్నార్ అలంకారంలో సిరుల తల్లి

విశాలాంధ్ర - తిరుపతి: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగో రోజు బుధవారం ఉదయం అమ్మవారు శ్రీ రాజమన్నార్ అలంకారంలో చర్నాకోలు, దండం ధరించి కల్పవృక్ష వాహనంపై భక్తులను కటాక్షించారు.అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదులుతు ఉండగా మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు వాహనసేవ సాగింది. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని సేవించుకున్నారు.పాలకడలిని అమృతం కోసం మథించినవేళ లక్ష్మీదేవికి తోబుట్టువైంది కల్పవృక్షం. ఈ ఉదారదేవతావృక్షం అన్ని కోరికలనూ తీరుస్తుంది. ఖడ్గాన్ని, యోగదండాన్ని ధరించే గోపకిశోరుడిలా గోసంపదను పరిరక్షించే మంగళదేవత అలమేలుమంగ. మంగమ్మ పాదాలు కల్పతరువు చిగురును తలపిస్తున్నాయని అన్నమయ్య కీర్తించారు. కోర్కెలను ఈడేర్చే కల్పవృక్షంపై విహరిస్తున్న అలమేలుమంగ ఆశ్రితభక్తులకు లేముల్ని తొలగించే పరిపూర్ణశక్తి.మధ్యాహ్నం 12.30 గంటల నుండి శ్రీ కృష్ణస్వామి మండపంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు. ఇందులో పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనె, పన్నీరు, వివిధ రకాల ఫలాలతో అభిషేకం చేస్తారు. అనంతరం అమ్మవారికి విశేషంగా అలంకారం చేశారు. సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు ఊంజల్‌సేవ వైభవంగా జరగనుంది.అలాగే రాత్రి 7 నుండి 9 గంటల వరకు శ్రీ పద్మావతి అమ్మవారు హనుమంత వాహనంపై భక్తులకు కనువిందు చేయనున్నారు. వాహనసేవల్లో శ్రీశ్రీశ్రీ పెద్ద జీయ్యంగార్, శ్రీశ్రీశ్రీ చిన్న జీయ్యంగార్, ఈవో ఎవి ధర్మా రెడ్డి దంపతులు,చంద్రగిరి ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు, జెఈవో వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఆగమ సలహాదారులు శ్రీనివాసచార్యులు, విఎస్‌వోలు మనోహర్, బాలి రెడ్డి, ఏఈవో ప్రభాకర్ రెడ్డి, ఆలయ అర్చకులు బాబు స్వామి, సూపరిండెంట్ మధు, ఆర్జితం ఇన్స్పెక్టర్ దాము పాల్గొన్నారు.

శ్రీ పద్మావతి అమ్మవారికి నూతన సూర్యప్రభ వాహనం

విశాలాంధ్ర - తిరుపతి: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో బుధవారం ఉదయం నూతన సూర్యప్రభ వాహనానికి టీటీడీ ఈఓ శ్రీ ఎవి ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జెఈవో శ్రీ వీరబ్రహ్మం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.రూ.3 కోట్ల వ్యయంతో తయారు చేసిన ఈ వాహనంలో 6 కేజీల బంగారం కూడా ఉపయోగించి టీటీడీ నూతన సూర్యప్రభ వాహనాన్ని తయారు చేయించింది . శ్రీ పద్మావతి అమ్మవారి వాహన సేవలలో ఈ వాహనాన్ని వినియోగిస్తారు.ఈ పూజ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం ఏఈఓ శ్రీ ప్రభాకర్ రెడ్డి ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

దాతల ఆరోపణపై సమగ్ర విచారణ

ఆలయ చైర్మన్, కార్య నిర్వహణ అధికారి

విశాలాంధ్ర - ఐరాల: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం అనుబంధం ఆలయం శ్రీ మరగతా అంబికా సమేత మణికంఠేశ్వరాలయ ఉప ప్రధానార్చకులు ఎన్ సోమశేఖర్ గురుకుల్ పై దాతలు చేసిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి ఈవో వెంకటేశు తెలిపారు. బుధవారం వారు ఈవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చిత్తూరుకు చెందిన విజయలక్ష్మి దాత సోమశేఖర్ గురు కులపై కొన్ని ఆరోపణలు చేసినట్లు తెలిపారు సమగ్ర విచారణ నిర్వహించి దోషులపై కఠిన చర్య లు తీసుకుంటామని తెలిపారు దిన దినాభివృద్ధి చెందుతున్న కాణిపాకం దేవస్థానంలో ఇటీవల దాతలు అందజేసిన విరాళాలపై వచ్చిన ఆరోపణలపై ఆలయ ప్రధాన అర్చకులు ధర్మేశ్వర్ గురుకుల్ ఇదివరకే సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే సోమశేఖర్ గురుకుల్ పై వచ్చిన ఆరోపణలపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు ఇది ఇలా ఉండగా భక్తులు ఎవరైనా తమ కానుకలలో విరాళాలను దేవస్థానం హుండీ ద్వారా కానీ నేరుగా కానీ అందజేయాలని సూచించారు. విరాళాధాతలు డొనేషన్ కౌంటర్ ద్వారా సంప్రదించి విరాళాలకు సంబంధించిన రసీదులను అప్పటికప్పుడు పొందాలని సూచించారు .విరాళాలకు సంబంధించి రసీదులను సకాలంలో ఇవ్వకుంటే తగిన ఆధారాలతో నేరుగా ఈ ఒక ఫిర్యాదు చేయాలని తెలిపారు .అలాగే భక్తులు దాతలు ఎట్టి పరిస్థితుల్లోనూ అర్చకుల ద్వారా కానీ మధ్యవర్తులు ద్వారా కానీ విరాళాలను కానుకలను ఇవ్వరాదని పేర్కొన్నారు. అటువంటి విరాళాలకు దేవస్థానం బాధ్యత వహించదని చైర్మన్ మోహన్ రెడ్డి ,ఈవో వెంకటేశు తెలిపారు. ఆలయ అర్చకులు కూడా భక్తుల నుంచి నేరుగా విరాళాలను కానుకలను నేరుగా స్వీకరించరాదని తెలిపారు .ఈ మేరకు ఇదివరకే అర్చకులు అందరికీ జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఇదిలా ఉండగా కోట్లాది రూపాయలు అంచనాలతో దేవస్థానంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా సాగుతున్నాయని వారు తెలిపారు .ఇందుకు భక్తులు విరాళా దాతలు తమ వద్ద సహకారం అందించాలని వారు సూచించారు.

కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల శాఖ మంత్రిరాక

విశాలాంధ్ర - తిరుపతి: కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి ఈ నెల 27, 28 న జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల తేది 27 న సాయంత్రం నాగపూర్ నుండి బయలుదేరి రాత్రి 7.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని తిరుమల వెళ్లి రాత్రి బస చేస్తారు. తేది 28 న ఉదయం తిరుమల శ్రీవారిని, తిరుచానూరు అమ్మవారిని దర్శించుకుని 10.30 గంటలకు నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ గ్రౌండ్ నందు జరిగే జాతీయ రహదారుల కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.45 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని నాగపూర్ తిరుగుప్రయాణం కానున్నారని ఆ ప్రకటనలో తెలిపారు.

అంతర్జాతీయ స్థాయిలో అమర రాజాకు 8 అత్యున్నత అవార్డులు

విశాలాంధ్ర - రేణిగుంట : అంతర్జాతీయ స్థాయి 47 వ క్వాలిటి కంట్రోల్ సర్కిల్ పోటీలలో అమర రాజా సంస్థ నుంచి పాల్గొన్న 8 టీమ్ లకు అత్యున్నత అవార్డులు (గోల్డ్ అవార్డులు) లభించాయి. ఇండోనేసియాలోని జకార్తాలో గత వారం 15 వ తేదీ నుంచి 18 నవంబర్ వరకు జరిగిన ఈ పోటీలలో అమర రాజా సంస్థతో పాటు 14 దేశాల నుండి 800 పైగా టీమ్ లు పాల్గొన్నాయని అమరరాజ సంస్థ యాజమాన్యం మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హర్షవర్ధన్ గౌరినేని మాట్లాడుతూ "మహోన్నత విజయాలనేవి ఎప్పుడూ కూడా ఉమ్మడి లక్ష్యం దిశగా ఒకే తరహా ఆలోచనతో ముందుకు వచ్చి కలిసికట్టుగా పనిచేసినప్పుడే వరిస్తాయి. మా బృందాలు దీనిని అసాధారణ విజయాలతో నిరూపించాయి. అంతర్జాతీయ స్థాయిలో మా బృందాల ఏకీకృత లక్ష్యాలు వెల్లడయ్యాయి. మా ఉద్యోగుల సమిష్టి కృషి గొప్ప ఫలితాలను సాధించడానికి, మహోన్నత శిఖరాలను అధిరోహించడానికి మాకు సహాయపడింది. క్వాలిటీ సర్కిల్ బృందంలోని ప్రతి ఒక్కరికీ నా అభినందనలు"అని అన్నారు. చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ సీ నరసింహులు నాయుడు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ వేదికపై మా బృందాలు సాధించిన విజయాల పట్ల నేను సంతోషంగా ఉన్నానన్నారు. అమర రాజా గ్రూప్ వద్ద మేము కోరుకుంటున్న నాణ్యతా నియంత్రణ ప్రమాణాలను చేరుకుంటున్నామనడానికి ఈ అవార్డులు ఓ నిదర్శనంగా నిలుస్తాయి. నిరంతరం మెరుగైన ప్రమాణాలు ఏర్పరుచుకోవాలనే మా కోరిక, సంస్కృతిని ఇది ప్రతిబింబిస్తుంది మరియు భాగస్వామ్య, కలుపుకుపోయే పద్ధతిలో అభివృద్ధిని కోరుకోవడాన్నీ సూచిస్తుందని అన్నారు.క్వాలిటీ కంట్రోల్ సర్కిల్ అనేది ఏదైనా సమస్యను పరిష్కరించడానికి ఉపయోగించే ఒక విధానం. దీనిలో పని ప్రదేశంలో ఉన్న ఆపరేటివ్ ఉద్యోగులు టీమ్ లుగా ఏర్పడి సమస్యలను గుర్తించి, కారణాలను విశ్లేషించడం మరియు వాటికి పరిష్కారాలను రూపొందిస్తాఅన్నారు. తద్వారా నాణ్యతా మరియు వ్యాపార ప్రమాణాలలో నిరంతర మెరుగుదలకు సమిష్టిగా కృషి చేస్తామన్నారు.ప్రపంచ వ్యాప్తంగా 14 దేశాల నుంచి 800 బృందాలకు చెందిన 5వేల మందితో పోటీపడి ప్రతి విభాగంలోనూ అమరరాజా బృందం గోల్డ్ అవార్డు గెలుచుకుందని తెలిపారు.

ముందు జాగ్రత్తలతో నిమ్మలో మంచి దిగుబడులు

విశాలాంధ్ర - గూడూరు : నిమ్మ తోటలలో ముందు జాగ్రత్తలతో మంచి దిగుబడులు పొందవచ్చునని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ శాఖ ఏడిఏ భాస్కరయ్య తెలిపారు. గూడూరు మండలం పాలిచెర్ల గ్రామంలో ఉద్యాన పంటల సాగుపై ఆత్మ పథకం ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన రైతు శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నిమ్మ తోటలకు విరివిగా సేంద్రియ ఎరువులు, వేప పిండి, జీవ శిలీంద్ర నాశిని మందులు, జీవన ఎరువులు వాడకం వలన మొక్కలు ఆరోగ్యంగా పెరుగుతాయన్నారు. చెట్లకు చీడలను తొలి దశలోనే నివారణ చర్యలు చేపడితే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. జిల్లా వనరుల కేంద్రం ఏఓ వేణుగోపాల రావు మాట్లాడుతూ రబీ కాలంలో సాగు వరి యాజమాన్యం గురించి వివరించారు. వరిలో చిరుపొట్ట దశలో పొటాష్ వాడకం వలన గింజ నాణ్యత పెరుగుతుందని తెలిపారు. మండల వ్యవసాయాధికారి వి.రమేష్ మాట్లాడుతూ,పంట నమోదు చేసిన రైతులకు ఫిజికల్ అక్నాలెడ్జ్మెంట్ పత్రాలను అందించి. పంటలోన్ కొరకు, వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంటరుణాల కొరకు, పంటల బీమా,పంట నష్ట పరిహారం కొరకు పంట నమోదు చేసుకుని రైతులు తప్పని సరిగా ఈ ఫిజికల్ అక్నాలెడ్జ్మెంట్ పత్రాలను రైతు భరోసా కేంద్రం నుంచి పొందాలని తెలిపారు. అనంతరం ఆత్మ నెల్లూరు డిపిడి శివన్నారాయణ, గూడూరు ఏడిఏ గోపి నాయక్, మండల వ్యవస్థాధికారి రమేష్, వీఏఏ శివ, మమత బృందం కలిసి నిమ్మ తోటలు పరిశీలించి రైతులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలిచెర్ల గ్రామ సర్పంచ్ కె. విజయ భాస్కర్ రెడ్డి, ఆర్ బికే వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఈ. వసంత్ కుమార్ రెడ్డి, యాలపల్లి శ్రీనివాసులు, భాస్కర్ రాజు, శ్రీనివాసులు రాజు, బాబు, శ్రీనివాసులు, సురేష్, రైతులు పాల్గొన్నారు.

జిల్లా సమీక్ష సమావేశానికి సమగ్రనివేదికలు సిద్ధంచేయండి: కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి: జిల్లా సమీక్షా సమావేశంకు నివేదికలు పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో ఈ నెల 26 తేదీన జరగబోవు జిల్లా సమీక్షా సమావేశం నేపథ్యంలో ముందస్తుగా సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు వారి వారి శాఖలకు సంబంధించిన పురోగతి, వాటి అమలులో ఎదుర్కొంటున్న సవాళ్లు వాటిని అధిగమించడానికి తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై సమగ్ర నివేదికలతో హాజరు కావాలని సూచించారు. ఈ సమావేశంలో గౌరవ మంత్రులు, ప్రజా ప్రతినిధులు హాజరు అవుతారని, గతంలో డి.ఆర్.సి. లో చర్చించబడిన అంశాలపై తీసుకున్న చర్యలను వారికి నివే దించాల్సి ఉంటుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాస రావు, జిల్లా ప్రణాళికా అధికారి అశోక్ కుమార్, పి.డి. డ్వామా శ్రీనివాసప్రసాద్, ఎస్.ఈ. ఆర్.డబ్ల్యు.ఎస్. విజయ కుమార్, ఎ.డి. సర్వే జయ రాజ్, డి.ఆర్.డి.ఎ.పి.డి.జ్యోతి,మెప్మాపి.డి.రాధమ్మ,హౌసింగ్ పి.డి. చంద్రశేఖర్ బాబు, జిల్లా పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారిశంకర్ నారాయణ, ఇరిగేషన్అధికారులు, డి.ఎం.హెచ్.ఓ శ్రీహరి, డి.ఈ.ఓ. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆహార ఆధారిత పరిశ్రమలకు విరివిగా రుణాలు : డిఆర్ఓ

విశాలాంధ్ర - చిత్తూరు: ఆహార ఆధారిత పరిశ్రమలకు బ్యాంకులు విరివిగా రుణాలు అందించి మరింత అభివృద్ధి చెంది ఎలా చూడాలని జిల్లా రెవిన్యూ అధికారి ఎన్. రాజశేఖర్ అన్నారు. బుధవారం డిఆర్ఓ సమావేశ మందిరంలో బ్యాంకర్లు వివిధ శాఖలకు చెందిన అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో సుమారు 63 రకాల ఆహార ఆధారిత పరిశ్రమలు కుటుంబాలలో కుటుంబ సభ్యులతో నిర్వహించబడుతున్నాయని ఈ విధంగా నిర్వహించబడే గ్రూపులకు గ్రూపుల సభ్యులకు ఆర్థిక సహాయం అందిస్తే మరింతగా వారు ముందుకు వెళ్లే అవకాశం ఉంటుంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే జగనన్న తోడు వైయస్సార్ ఆసరా వంటి పథకాలు చేపట్టడం ద్వారా ఎంతగానో ఆదుకుం టున్నా యని మరింతగా వారు వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకునేందుకు మరిన్ని పరిశ్రమలను ఇళ్లల్లో ఏర్పాటు చేసుకునేందుకు తగిన రుణ సహాయం అందించాలన్నారు. ఆహార ఆధారిత పరిశ్రమలకు బ్రాండ్ కల్పించడానికి డిఆర్డిఏ అధికారులు కృషి చేయాలని ఆ విధంగా చేయడం ద్వారా మహిళా గ్రూపులతో తయారు చేయబడినది కాబట్టి మరింతగా కొను గోలు చేసే వీలు ఉంటుందని అన్నారు. ప్రభుత్వం సర్వీస్ టాక్స్ లాంటివి చిన్న చిన్న వ్యాపారాలకు మినహా యింపు చేసిందని మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ వారు ఈ ప్రకటన వెల్లడించారని అయితే వ్యాపార వ్యవహారాలకు బ్రాండింగ్ అనేది తప్పనిసరి అని అన్నారు. మహిళల జీవన ప్రమాణాలు పెంచితే సమాజం యొక్క జీవన ప్రమాణం పెరిగినట్లుగా ఉంటుందని ప్రభుత్వం భావించడం జరుగుతుందని ప్రభుత్వ ఆశయాల మేరకు రుణాలు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని బ్యాంకర్లకు సూచించారు. ఈసమావేశంలో జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి, డిఆర్డిఏ పిడి తులసి, డ్వామా పిడి చంద్రశేఖర్, పశుసంవర్ధక శాఖజెడివెంకటరావు,జిల్లా సహకార అధికారి బ్రహ్మానంద రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ శేషగిరిరావులు పాల్గొన్నారు.

మహిళలపై హింసలు అరికట్టాలి

విశాలాంధ్ర - చిత్తూరు: మహిళలు, బాలికలపై హింసలు జరగకుండా చూడాల్సిన బాధ్యత మనందరి పై ఉందని డిఆర్ ఓ యన్.రాజశేఖర్ పేర్కొన్నారు. బుధవారం డి ఆర్ ఓ సమావేశం హాల్ నందు డిఆర్డీఏ పిడి, డీఎంకె. తులసి, జడ్పీ సీఈఓ, ప్రభాకర్ రెడ్డి,డీఈఓ విజయేంద్రరావు,డిపిఓ లక్ష్మి, స్త్రీ శిశు సంక్షేమ,గిరిజన, బిసి, సంక్షేమ, వయోవృద్ధులు,పోలీసు శాఖల అధికారులతో కలసి,లింగ ఆదారిత వివక్షత పై జాతీయ ప్రచారంలో చేయవలసిన కార్యక్రమాల నిర్వహించే విధానంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. దేశంలో ఎక్కడో ఒక్క చోట ప్రతి 11 నిమిషాల వ్యవధిలో మహిళలు, బాలికలు మరియు హిజ్రాలపై వివక్షత వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయ ని,హింసలు జరగకుండా నిర్మూలించవలసిన బాధ్యత మనందిరిపై వుందన్నారు. ఈనెల 25 నుండి డిసెంబర్ 23వ తేదీ వరకు జిల్లాలో లైన్ డిపార్ట్మెంట్ సమన్వయం చేసుకొని నెల రోజుల పాటు రోజువారి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. లింగ ఆదారిత వివక్షకు వ్యతిరేకంగా గ్రామ సంఘాల ద్వారా ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలిపారు. బాలికల ఆత్మ రక్షణ కోసం ప్రభుత్వం అనేక రకాల చట్టాలను కల్పించడం జరిగిందని,ఆ చట్టాలు మహిళలు,బాలికలు మరియు హిజ్రాలు ఉపయోగించుకోవాలన్నారు. పాఠశాలల్లో కళాశాలలోని బాలికలు దిశ యాప్, చట్టాలపై అవగాహన పెంచుకోవలన్నారు. పాఠశాలలు కళాశాలలో బాలికలు డ్రాప్ అవుట్ లేకుండా చూడాలని, బాల్య వివాహాలు జరగకుండా అరికట్టాలని, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను గురించి బాలికలు తెలియజేయాలన్నారు. వీటిపై నవంబర్ 25 నుండి డిసెంబర్ 23 వరకు రోజువారి కార్యక్రమాలకు సంబంధించి డ్వాక్రా మహిళలు, ఆశ వర్కర్స్, వివోలు,అంగన్వాడీ సహాయకులు,తదితరులు ప్రచారం చేయించాలన్నారు.

గూడూరులో భారీ వర్షం – రోడ్లు జలమయం

విశాలాంధ్ర - గూడూరు : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారడంతో గూడూరు ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూ ఉండడంతో పట్టణంలోని పలు వర్గాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీంతో భవన కార్మికులు, కూలీలు, చిరు వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.బుధవారం ఉదయం గంట పాటు భారీ వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో కాలువలు పొంగి మురుగునీరు రోడ్లపై వర్షపునీటితో కలిసి ప్రవహించింది. దీంతో పాదచారులు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరో రెండు రోజుల పాటు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. దీంతో స్థానిక యంత్రాంగం అప్రమత్తమై ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు.

సురుటుపల్లి ఆలయ చైర్మన్ పదవిపై పలువురు ఆశావహుల కన్ను

- త్వరలో నామినేటెడ్ పదవుల పందేరానికి శ్రీకారం

విశాలాంధ్ర- సత్యవేదు: సత్యవేదు నియోజవర్గంలో నామినేట్ పదవుల పందేరం మొదలయ్యాయి.ఇందులో భాగంగానే నియోజవర్గంలోని నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీపల్లికొండేశ్వర స్వామి ఆలయ చైర్మన్గా ఏవీఎం మునిశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలోని ధర్మకర్తల మండలి రెండేళ్ల పదవి కాలం నవంబర్ ఐదో తేదీతో ముగిసింది.ఈ నేపథ్యంలో కొత్త ధర్మకర్తల మండలి చైర్మన్ పదవి కోసం అధికార పక్షం చెందిన పలువురు ఆశావహుల కన్ను పడింది.ఈ క్రమంలో ధర్మకర్తల మండలి నియామక విషయంలో ఏకాభిప్రాయ సాధన దిశగా స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దృష్టి సారించారు.ఇందులో భాగంగానే దీనిపై మంగళవారం నాగలాపురంలో నియోజవర్గంలోనే పలు మనలాల వైఎస్ఆర్సిపి నాయకు లతో ఎమ్మెల్యే ఆదిమూలం సమావేశం నిర్వహించి చర్చించారు.అయితే సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పదవిపై పలువురు వైఎస్ఆర్సిపికి చెందిన నేతలు తెరపైకి వచ్చారు. సత్యవేదు మండలానికి సంబంధించి మాజీ ఆలయ చైర్మన్ ఏవీఎం మునిశేఖర్ రెడ్డి,సెంథిల్ కుమార్,నాగలాపురం మండలానికి సంబంధించిన మురళి,సురేష్, గుణశేఖర్ రెడ్డి, పిచ్చాటూరు మండ లానికి సంబంధించి భాస్కర్ నాయుడు తదితరులు పోటీ పడుతున్నట్టు సమాచారం.సురుటుపల్లి ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్గా మూడోసారి తనకు అవకాశం కల్పించాలని మాజీ ఆలయ చైర్మన్ మునిశేఖర్ రెడ్డి విన్నవించుకో గా,మిగిలిన వారు కొత్తగా అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే ఆదిమూలంను కోరినట్టు తెలిసింది .అయితే వీరే గాక సత్య వేదు మండలం దాసుకుప్పం వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఏవీఎం బాలాజీ రెడ్డి ఆలయ చైర్మన్ పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం.కాగా జిల్లా రాజకీయాలను శాసిస్తున్న రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి, పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి ఆశీస్సులు తమకే పుష్కలంగా ఉండ దం వల్ల ఈసారి కూడా తమకే ఆలయ చైర్మన్ పదవి వరిస్తుందని మాజీ ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఏవీఎం మునిశేఖర్ రెడ్డి సన్నిహితుల వద్ద స్పష్టం చేసినట్లు సమా చారం. అయితే ఈసారి ఎలాగైనా సురుటుపల్లి ఆలయ చైర్మన్ పదవిని దక్కించుకోవడానికి ఏవీఎం బాలాజీ రెడ్డి ఇప్పటికే రంగంలోకి దిగారు.ఈ నేపథ్యంలో స్థానిక ఎంపీపీ ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డి,జడ్పిటిసి విజయలక్ష్మి చంద్ర శేఖర్ రెడ్డితోపాటు ఇతర పలు వురు వైఎస్ఆర్సిపి నేతలను కలిసి మద్దతు కూడగట్టు పనిలో నిమగ్నమయ్యారు .నేడో,రేపో పలువురు వైఎస్ఆర్సిపి నేతలతో కలిసి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసి ఆశీస్సులు పొంద నున్నారని తెలిసింది.అయితే ఆలయ చైర్మన్ పదవిపై పలువురు ఆశావహులు పోటీ పడుతున్న స్థానిక ఎమ్మెల్యే ఆది మూలం సిఫార్సు,రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీస్సులు పుష్కలంగా ఎవరికి ఉంటుందో వారిని సురుటు పల్లి ఆలయ చైర్మన్ పదవి వరించనున్నది అనుటలో సందేహం లేదు.మరి దీనిపై వేచి చూడాల్సిన అవసరం ఉంది.

2600 మందితో గట్టి భద్రతా పరమైన చర్యలు

శ్రీ పద్మావతి అమ్మవారి పంచమి తీర్థానికి ముందస్తు భద్రతా ఏర్పాట్లు పరిశీలన.

విశాలాంధ్ర -తిరుపతి: జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి ఐపీఎస్ తిరుమల తిరుపతి దేవస్థానం,, పోలీస్ మరియు టిటిడి అధికా రులతో పంచమి తీర్థం భద్రతపై సమీక్ష నిర్వహించారు .అనం తరం అమ్మవారి ఆలయ నాలుగు మాడ వీధుల్లో పాటు పుష్కరిణి పరిసర ప్రాంతాలను పరిశీ లించి భద్రతా పరమైన అంశాలపై చర్చించారు.తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మో త్స వాలకు ముందస్తు భద్రతా పరమైన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ .పి. పరమేశ్వర రెడ్డి ఐపీఎస్.బుధవారం తిరుపతి జిల్లా ఎస్పీ తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో చివరి రోజు అయిన పంచమి తీర్థం నాడు పుష్క రిణి పుణ్య స్నానం ఆచరించడానికి అశేషంగా భక్తుల తాకిడి ఉన్నందున ఆదిశగా బందోబస్తు పరంగా ఏర్పాటు చేయాల్సిన చర్యలపై అధికారులతో చర్చించి అవసరమైన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు.పంచమి తీర్థం నాడు పుష్కర స్థానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకునే బాధ్యత పోలీసు వారు తీసుకో వాలన్నారు వివిధ ప్రాంతాల నుండి అలాగే పక్క రాష్ట్రాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున భద్రతాపరమైన చర్యలను గట్టిగా తీసుకోవాలని అలగే వాహనా లకు పార్కింగ్ కొరకు అనువైన పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి అక్కడ తగిన ఏర్పాట్లను చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా యస్.పి పరమేశ్వర రెడ్డి, ఐ.పి.యస్ మాట్లాడుతూ రెండు సంవత్సరాల తర్వాత శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించ బడుతున్నాయి. అందులో భాగంగా ఈ నెల 28వ తారీకున పంచమి తీర్థం ఉన్నందున భక్తులు అధిక సంఖ్యలో వస్తారని అంచనా. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగింది. సుమారు 2600 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పా టు చేసుకోవడం జరుగుతుంది. భక్తులను ముందుగా హెూల్డింగ్ పాయింట్లలో ఉంచడం జరు గుతుంది. తరువాత వీళ్ళని పుష్కరిణిలోకి అనుమతించబడతారు. అంత సమయం వరకు ఇక్కడ వేచి ఉండాలి భక్తులకు ఇక్కడ ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఎటువంటి సంఘటనలు జరగ కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరిగింది కావున భక్తులు సమన్వయంతో సహక రించాలని కోరుచున్నామని జిల్లా యస్.పి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి లుఅడ్మిన్ ఇ.సుప్రజమేడం, క్రైమ్ విమలకుమారి మేడం గారు, డిఎస్పీ లు ఈస్ట్ మురళీకృష్ణ,తిరుచానూరు సీఐసుబ్ర హ్మణ్యంరెడ్డి, టి.టి.డిఅధికారులు మరియు ఎస్సై పాల్గొన్నారు.

ఎస్‌బిఆర్‌పురం చెరువు తూముల తీయాలి: సర్పంచ్ మణిరాజు

490ఎకరాల వ్యవసాయపంట భూములు మునక,పట్టించుకోని అధికారులు

వ్యవసాయం లేకుండా అల్లాడుతున్న రైతులు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు టౌన్ వడమాల పేట మండలంలోని ఎస్.బి.ఆర్ పురం గ్రామంలో గత నాలుగైదు సంవత్సరములుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల సుమారుగా మూడు సంవత్సరాల క్రితం పండిన వ్యవసాయ వరి పంటలు మునిగిపో వడంతో రైతులకు గ్రామస్తులకు తీవ్రనష్టం వాటిల్లింది.వ్యవసాయ రైతులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి నష్టపరి హారాలు అంద కపోవడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యారు ఇదే గ్రామంలో మరో పంటకు, చాలా ప్రాముఖ్యత కలిగిన మామిడి పంట ఉండడం గమనార్కం రాష్ట్రంలో గాని, చిత్తూరు జిల్లాలో గాని ఎక్కడలేని విధంగా ఇక్కడ మామిడి పంటకు చాలా ప్రాముఖ్యత కలిగి ఉండడం విశేషం మామిడికాయ పంట వల్ల అటువైపు నుంచి కూడా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లడంతో రైతులు, గ్రామస్తులు కుటుంబ పోషణకు ఎలాంటి ఆధారం లేకుండా వలస కూలీలుగా మారి ,పుట్టిన ఊరుని, వదిలిపెట్టడం జరుగుతున్నది.వడమాల పేట మండలంలోని మేజర్ పంచాయతీ కలిగిన గ్రామం శ్రీ బొమ్మరాజపురం సుమారుగా 1500 కుటుంబాలు నివసిస్తున్న గ్రామం ఇది ఓటర్ల సంఖ్య 2500 పైచిలుక కలిగిన గ్రామం ఇది 5000 చిల్లర పైగా జనాభా కలిగిన గ్రామం ఇది శ్రీ బొమ్మ రాజు పురం ఏర్పడిన తర్వాత చెరువు పోరంబోకు భూమి విస్తీర్ణం 48 ఎకరాలు, అనంతరం 125 ఎకరాలను చెరువు విస్తీరణం చేయగా, అప్పటికే చెరువు నిండడంతోదళితఆదిఆంధ్రవాడ.మునిగిపోయేది.అప్పటి జిల్లా కలెక్టర్ చెరువుక ట్టను పెంచి కట్టడానికి అంగీకారం తెలపలేదు 1960 సం లో చెరువు కట్టను 5 అడుగులు పెంచి కట్టడం వలన అప్పటినుంచి 490 ఎకరాలు అప్పుడప్పుడు పడుతున్న మునగడం కలుజు పారడం జరు గుతున్నది ఈ మధ్యకాలంలో 2019లో కురిసిన అతి భారీ వర్షాల కారణంగా అప్పట్నుంచి, నేటి వరకు చెరువు మునిగిపోయి చెరువు నీరు ఎటువైపు ప్రవహించలేక చెరువు తూములు తీయలేనందున గ్రామస్తులకు తీవ్రంగా నష్టం వాటిల్లిందని గ్రామస్తులు తెలిపారు .చెరువు నీరు కలుషితమై చేపలు రోగాలకు గురై, చేపలు చనిపోవడం త్రాగు నీరు కూడా కలుషితంతో గ్రామస్తులకు రోగాలు రావడం, దానివలన సుమారుగా 80 మందికి పైగా చనిపోవడం జరిగిం దన్నారు చెరువు తూములు తీయాలని పలుమార్లు స్థానిక ఎమ్మార్వో ఎంపీడీవో జిల్లా కలెక్టర్లకు మరియు నగరి ఎమ్మెల్యేకి స్థానిక మంత్రులకు తెలియజేసిన ఫలితం లేకుండా పోయింది ఇప్పటికైనా నగరి శాసనసభ్యులు, మంత్రి ఆర్. కే.రోజా చొరవ తీసుకొని, ఎస్. బి.ఆర్.పురం గ్రామ చెరువు తూములు తీయడంతో రైతులను ఆదుకున్నవారవుతారని ఆవేదన వ్యక్తం చేసిన గ్రామస్తులు.గ్రామ సర్పంచ్ మణి రాజు మాట్లా డుతూ చెరువు మునిగిపో వడంతో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి వ్యవసాయ పంటలు లేకుండా పాడి పశువులను,కూడా అమ్మేసే దుస్థితి నెలకొన్నది మా గ్రామంలో గతం లో చెరువు మునగడం వలన దళిత ఆదిఆంధ్రవాడ కాలనీ మొత్తం చెరువు నీటితో నిండిపోయి, కాలనీవా సులు ఉండడానికి ఇల్లు కట్టుకోవడానికి ,తినడానికి తిండి లేకుండా అల్లాడారు గ్రామస్తులు మొత్తం విషజ్వరాలతో మరి కొన్ని వ్యాధులతో సతమతమైపోయారు.సుమారుగా గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎలాంటి సహాయం చేయలేకపోయారు మళ్లీ వర్షాకాలం రానునందున ముందు జాగ్రత్తగా ప్రభుత్వం మరియు స్థానిక మంత్రి నగరి ఎమ్మెల్యే చొరవతో ఎస్.బి .ఆర్. పురం గ్రామ పంచా యతీ చెరువు పై చర్యలు చేపట్టి చెరువు తూములు తీయాలని ఆయన కోరారు. వ్యవసాయ కూలీ మాట్లాడతూ గత రెండు మూడు సంవత్సరాలకు కురుస్తున్న అకాల వర్షాలు కారణంగా గ్రామ పరిధిలో ఉన్నటువంటి చెరువు పూర్తిగా పంటలన్నీ ,వ్యవ సాయ భూ ములు మునిగిపోయి తీవ్ర నష్టం వచ్చిందన్నారు కనీసం ఆవులకు, మేకలకు, గొర్రెల కు,ఇతర పాడి పశువులకు మేత లేకుం డా అమ్మేయడం జరుగుతుందన్నారు సుమారు 490 ఎకరాల పైగా వ్యవసాయ భూములు ముని గిపోవడం వలన గ్రామస్తులకు ఎలాంటి పని లేకుండా వాచ్మెన్లుగా,మేస్త్రి కూలి పనులకు ఇలా ఎన్నో పనులకు పట్టణ ప్రాంతాలైన తిరు పతిసెల్లారు, మద్రాస్ ,కర్ణాటక,ఇంకాఇతర ప్రాంతాలకు తరలి వెళ్లడం జరుగుతున్నారు ఇకనైనా స్థాని క ఎమ్మెల్యే,అధికారులుపైసమస్యపైచర్యలు చేపట్టి చెరువు తూములు తీపించాలని కోరారు

నల్ల వస్త్రాలు ధరించడం నేరమా...

సీఎం సభలో సాక్షాత్తూ మహిళల అవమానించడం సిగ్గుచేటు

- తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి గుండాల లీలావతి

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అరాచక చర్యలు భీమవరం, నరసాపురంలో ముఖ్యమంత్రి సభలో మరొకసారి బహిర్గతమయ్యాయని తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి గుండాల లీలావతి అన్నారు. బుధవారం గూడూరు టీడీపీ కార్యాలయంలో ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. నల్ల దుస్తులు ధరించిన మహిళలను సభలోకి రానివ్వకుండా అవమాన పరచడం సిగ్గుచటన్నారు. వైసీపీ ప్రభుత్వం మహిళలపై వివక్ష చూపడం తగదన్నారు. నర్సాపురం సభలో నల్ల దుస్తులు తీసివేయాలని అధికారులు తెలపడంతో మహిళలు చాలా ఇబ్బంది పడ్డారన్నారు. మహిళలకు రక్షణ కల్పిస్తానని మాట్లాడుతున్న ముఖ్యమంత్రి అక్కడ మహిళలకు, యువతులను అవమానం జరుగుతున్నా పట్టించుకోకుండా సభ సాగించిన తీరు బాధాకరమన్నారు. మహిళల ధరించిన నలుపు రంగు దుస్తులను చూసి ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు. జడుసుకుంటు న్నారని, నల్ల వస్త్రాలతో నిరసన తెలుపుతున్నారని భయపడి వైసీపీ శ్రేణులు నరసాపురం సభలో మహిళలు చున్నీలు తీయించి సభకు పంపించిన పోలీసుల తీరు దారుణమన్నారు. నాయకుల దౌర్జన్యానికి పోలీసులు వంత పలకడం అన్యాయమన్నారు. తెలుగు మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి రక్షణ కలిపిస్తున్నారో నర్సాపురం సభ ఒక నిదర్శనమన్నారు.ఇటువంటిచర్యలు పునరావృతం కాకుండా మసలుకోవాలని హితవు పలికారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

ఎల్ఈడి లైట్లు ఏర్పాటును పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర - కుప్పం: బుధవారం కుప్పం చెరువు కట్ట నుండి ఎం.ఆర్ రెడ్డి సర్కిల్ వరకు, అదేవిధంగా చెరువు కట్ట నుండి విజలపురం సర్కిల్ వరకు రోడ్ డివైడర్ పై ఎల్.ఈ.డి లైట్లు ఏర్పాటు చేయడానికి డివైడర్ల స్థలాన్ని మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్ తోపాటు మున్సిపల్ కమిషనర్ రవి రెడ్డి పరిశీలించారు. డివైడర్లపై వాహన దారులకు, పట్టణ ప్రజలకు అనుగుణంగా ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ అధికారులకు కుప్పం వైకాపా ఇంచార్జ్,జిల్లా అధ్యక్షులు చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ సూచనల మేరకు ఎల్ఈడి లైట్లు అమర్చడానికి ఆదేశాలు జారీ చేశామని మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్ తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కుప్పం ఆర్ అండ్ బి డి.ఈ , మున్సిపల్ ఏఈ లోకేష్ , తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి కోసం తండ్రి మృతదేహం పడిగాపలా
-పెద్దల జోక్యంతో సద్దుమణిగిన వివాదం

విశాలాంధ్ర-కార్వేటినగరం: ఆస్తి తగాద కోసం తండ్రి మృత దేహాన్ని పడిగాపల పెట్టి సంఘటన మేజర్ పంచాయతీ కార్వేటినగరంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు కార్వేటినగరం తూర్పు వీదికి చెందిన గురువమండడి (80) కి ఇద్దరు భార్యలు ముందు భార్యకు ఒక్క కుమారు, ఆమె మరణంతో గురవమండడి మంగమ్మను రెండు పెళ్లి చేసుకున్నారు. అయితే రెండో భార్య మంగమ్మకు ఇద్దరూ కుమార్తెలు వారికి గతం 20 సంవత్సరాల క్రితం వివాహాలు జరిగాయి. అయితే పెద్ద భార్య కుమారుడు మురళీ అతని భార్యతో కలసి తండ్రి ఆస్తిని పిన్నమ్మకు చెప్పకుండా తన పేరుతో రాయించుకుని కనీసం నివాస్థలం కూడా లేదని మంగమ్మను - బెదిరింపులకు గురి చేయడంతో తన కుమార్తెలు గత కొన్నాళ్లుగా ఆస్తి తగాదపై కోర్టుకు వెళ్లారు. అయితే సోమవారం గురవ మండడి ఆనారోగ్యంతో మృతి చెందడంతో తమకు చెందాల్సిన ఆస్తి వివాదం తెగేంత వరకూ మృత దేహాన్ని ఖననం చేయకూడదని గొడవకు దిగారు. దీంతో ఏమి చేయ లేక మూడు రోజుల పాటు ఇంటి ముందు మృత దేహం పడిగాపులు కాశాయి. గ్రామస్తులు అందించిన పిర్యాదు మేరకు పోలీసులు రంగ ప్రవేశం చేసి గ్రామ పెద్దలు సహకారంతో బుధవారం సాయంత్రం వారికి సర్ది చెప్పి మృత దేహాన్ని ఖననం చేశారు.

మామిడి రైతులకు శిక్షణ

పలమనేరు - విశాలాంధ్ర: స్థానిక వెలుగు కార్యాలయంలోఉద్యాన శాఖ ఆధ్వర్యంలో పలమనేరులోని మామిడి పూత పిందె దశలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల పై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాస్త్రవేత్త డాక్టర్ రామయ్య ప్రిన్సిపల్ హెడ్ కాలేజ్ ఆఫ్ హార్టికల్చర్ అనంత రాజ పెట జిల్లా ఉద్యాన అధికారి డాక్టర్ మధుసూదన్ రెడ్డి ఉద్యాన సహాయ సంచాలకులు యు కోటేశ్వరరావు ఉద్యాన అధికారి లక్ష్మీ ప్రసూన రైతు భరోసా కేంద్రం సిబ్బంది.రత్న బయోటెక్ చైర్మన్ రత్న రెడ్డి విశ్వనాథ రెడ్డి, రంగ నాదం తిరుమలేష్ నాయుడు సుబ్రమణ్యం నాయుడు మండలంలోని అభ్యుదయ రైతులు పాల్గొని వారి ఉద్దేశించి మాట్లాడుతూ మామిడి పూత దశ మొదలు కాబోతున్న తరుణంలో పూత దశలో చేపట్టవలసిన సస్యరక్షణ పై శాస్త్రవేత్త రైతులకు అవగాహన కల్పించారు. మామిడిలో మొగ్గలు తొందరగా ఒకేసారి పూత రావడానికి 13:0:45(మల్టీ - కె)10 గ్రాములు /లీ - బోరాన్ 1.5 గ్రా/లీ నీటికి కలిపి డిసెంబర్ రెండవ వారంలో పిచికారి చేయాలని సూచించారు.తెనేమంచు పురుగుల నివారణకు మోనో క్రోటో ఫాస్ 1.5 మి.లీ లేదా ఇమిడా క్లో ప్రిడ్ 0.4 మి.లీ పిచికారీ చేయాలి అని సూచించారు.బూడిద తెగులు నివారణకు సల్ఫర్ 3గ్రా లేదా హెక్సాకోన జోల్ 2 మి.లీటర్ నీటికి కలిపి పిచకారీ చేయాలని సూచించారు.

వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటి నగరం : కార్వేటి నగరంలోని వృద్ధాశ్రమంలో బుధ వారం పట్టాభి రెడ్డి వర్ధంతి సందర్భం గా వారి కుటుంబ సభ్యులు మధు, శ్రీధర్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్న దానం స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఇదేవిధంగా వృద్ధులకు అన్నదానం చేయడం జరుగుతుందన్నారు. వృద్ధులను తల్లిదండ్రులతో సమానంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రవి, చాముండేశ్వరి, వృద్ధులు పాల్గొన్నారు

వకృత్వ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం ఎల్లంకివారి పల్లె ,కావేటి గారి పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం తిరుపతి రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ క్రియాశీలక సభ్యులు కుంచె లక్ష్మీపతి ఆధ్వర్యంలో గతంలో నిర్వహించినవకృత్వ పోటీలు, వ్యాసరచన పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత నిర్మాణంలో యువత పాత్ర , వ్యర్థ పదార్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై రాత పరీక్షలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదట, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశామన్నారు. అనంతరం నందనవనం జూనియర్ కళాశాలలో అమర్ రాజా స్కిల్ డెవలప్మెంట్ ద్వారా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తులసిరామ్, హెచ్ఎంలు సుమలత, మంజువాణి, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.వి చలపతి, రోటరీ క్లబ్ సభ్యులు సుధాకర్, రామ్మోహన్ రెడ్డి, కరుణానిధి, కుంచె లక్ష్మీపతి, సంతోష్ లు ఉన్నారు.

ఎస్వీయూ క్యాంపస్ పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (అప్ కాస్ట్) నిర్వహించనున్న 30వ నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ - 2022 రాష్ట్రస్థాయి పోటీలకు వెంకటేశ్వర యూనివర్సిటీ క్యాంపస్ పాఠశాల పదవ తరగతి విద్యార్థిని పల్లవి ఎంపికయ్యారు. జిల్లా స్థాయి పోటీలలో 94 ప్రాజెక్టులు పాల్గొనగా ఎస్వీయూ క్యాంపస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షకినమ్మ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని పల్లవి ఎకోసిస్టం ఫర్ హెల్త్ అండ్ వెల్ బీయింగ్ అనే అంశంపై రూపొందించిన ప్రాజెక్టు రాష్ట్ర స్థాయి పోటీలకు మొదటి ప్రాజెక్టుగా ఎంపికైంది. ఈ మేరకు తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్ బుధవారం బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు షకీనమ్మ, సైన్స్ ఉపాధ్యాయులు కె.వి.రాజు, మాధవి లత పాల్గొన్నారు.

మండల పరిషత్‌లో ఆధార్ నమోదు సేవలు ప్రారంభం

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆధార్ నమోదు సేవలు ప్రారంభమయ్యాయి.జిల్లా ఉన్నతాధికారి ఆదేశాల మేరకు ఆధార్ నమోదుపై ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు స్థానిక ఎంపీడీవో విజయకుమారి పేర్కొన్నారు.ఇందులో భాగంగానే వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల నాయకుడు,మాస్టర్ స్కూల్ అధినేత చంద్రశేఖర రెడ్డి తదితరులు ఆధార్ కేంద్రాన్ని సందర్శించి ఆధార్ నమోదు తీరును పరిశీలించడం జరిగింది.వయసు ఐదు సంవత్సరాల నుండి 15 సంవత్సరాలలోపు వారికి ఆధార్ కార్డు నమోదు,ఆధార్ కార్డులో చిరునామా, ఫోటో నమోదు చేయడం,ఆధార్ కార్డుకు మొబైల్ నెంబర్ను అనుసంధానం,వేలు ముద్రనమోదు వంటి సేవలను మదనంబేడు డిజిటల్ అసిస్టెంట్ బాలాజీ ఆధ్వర్యంలో సచివాలయ గ్రామ కార్యదర్శులు సునీల్,హరీష్,చేరివి, ఆరూరు మహిళా పోలీసులు లత,భార్గవి తదితరుల బృందం అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో మండలంలోని 10 గ్రామ సచివాల పరిధిలోని వారు ఆధార్ కేంద్రానికి తరలివచ్చి ఆధార్ నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవడం జరుగుతుంది.మండల పరిషత్ కార్యాలయంలో మూడు రోజులు పాటు ఆధార్ నమోదు సేవలు కొనసాగనుంది.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలనాధికారి రమణకుమార్, సీనియర్ అసిస్టెంట్ శివయ్య,జూనియర్ అసిస్టెంట్ సురేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

జగనన్న పాలవెల్లువ పథకం కింద జిల్లాలో ప్రతిరోజు పాల సేకరణ:కలెక్టర్

నేటి నుంచి పాల ధరను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం - ప్రైవేటు డైరీలకు ధీటు గా పాల ధరను ప్రభుత్వం ఇస్తోంది

విశాలాంధ్ర- చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు మరింత లబ్ధి చేకూర్చేందుకు అమూల్ డైరీ తో కలిసిప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న పాలవెల్లువపథకంలో భాగంగా ధరలను పెంచడం జరిగిందని జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ ఒక ప్రకటన లో తెలిపారు.జిల్లాసహకార శాఖ మరియు జిల్లా డైరీ డెవలప్మెంట్ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమ అమలు జరుగుతోంది.ఆవు పాలు: ఫ్యాట్ 3.5% ఎస్ ఎన్ ఎఫ్ 8.5%నకు, ప్రస్తుత ధర: రూ.30.50/లీటర్ నుండిరూ.32.13/లీటర్ కు పెంచడమైనది. గేదె పాలు:ఫ్యాట్:6.0%, ఎస్ ఎన్ ఎఫ్ 9.0% నకు,ప్రస్తుత ధర: రూ.42.50/లీటర్ నుండి రూ. 44.97లీటర్ కు పెంచడమైనది..అదేవిధంగా పాల నాణ్యతనుఅనుసరించి తగురీతిగా పాల ధర నిర్ణయించబడుతుంది.పాలను సేకరించే సెక్రటరీలకు ఇచ్చు నిర్వహణ చార్జీలు సాధారణం గా ఇచ్చు దాని కన్నా 20% పెంచడం జరిగింది. జిల్లా లో వి.కోట, రామకుప్పం మరియు శాంతి పురం మండలాల్లోని పరిధి లోని 74 మహిళా డైరీ సెంటర్ల నుండి రోజుకు సుమారుగా 6500 లీటర్ల పాల సేకరణ జరుగుతోంది .ఈ సంవత్సరము మే నెలలో ప్రారంభించిన అమూల్ పాల సేకరణదినదినాభివృద్ధి చెందుతూ అనేకమందిమహిళా పాడి రైతుల మన్న నలు పొందుతోంది. ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు డైరీలకు ధీటుగా పాల ధరను ఇస్తోంది.. పాడి రైతులకు మరింత లబ్ధి చేకూర్చడానికి 24వ తేదీనుండి పాల ధరను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఐసీడీఎస్ కార్యాలయాన్ని తరలించకండి

-అంగన్వాడీ కార్యకర్తలు మంత్రికి వినతి

విశాలాంధ్ర - కార్వేటినగరం: సీనియర్ ఐసీడీఎస్ కార్యాలయంగా కార్వేటినగరంలో ఉంటున్న కార్యాలయాన్ని ఆకస్మికంగా నగరికి తరలించాలన్న నిర్ణయాన్ని మార్చుకోవాలని నాలుగు మండలాలకు చెందిన అంగన్వాడీ సిబ్బంది బుధవారం ఎంపీపీ లతబాలాజీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామికి వినతిని అందించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ 1991 నుంచి పాలసముద్రం, శ్రీరంగరాజపురం, వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాలకు అందుబాటులో ఉంటున్న ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని ఉన్నట్లు ఉండి నగరికి తరలిస్తూ నిర్ణయం తీసుకోవడం బాధాకరమైందని అన్నారు. కార్వేటినగరం సమితిగా ఉంటున్నప్పటి నుంచి అన్ని ఉన్నత కార్యాలయాలైన సివిల్ సీ.ఐ కార్యాలయం, ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం, ఆటవీశాఖ కార్యాలయంతో పాటు ఐసీ డీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఉంటున్నాయని వాటిలో కార్వేటినగరం ఐసీడీఎస్ కార్యాలయాన్ని రెండుగా విభజించి పాలసముద్రం, కార్వేటినగరం సిబ్బందిని నగరిలోను, వెదురుకుప్పం, శ్రీరంగరాజపురం మండలాల సిబ్బందిని జీడీనెల్లూ ప్రాజెక్టు కింద చేర్చడం వల్ల రాక పోకలకు ఇబ్బంది కరంగా మారుతుందని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని వినతిలో తెలిపినట్లు పేర్కొన్నారు. దీంతో స్పందించిన ఉప ముఖ్యమంత్రి ఐసీడీఎస్ ప్రిన్సిపల్ సెక్రటరీ రవిచంద్రతో ఫోన్ ద్వారా మాట్లాడి సీనియర్ ఐసీడీస్ కార్యాలయంగా గుర్తింపు పొందిన కార్వేటినగరం కార్యాలయాన్ని అక్కడే ఉండే విధంగా చూడాలని ఆదేశించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతబాలాజీ,మండల కన్వీనర్ ధనంజయవర్మ నాలుగు మండలాలకు చెందిన అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుకాసురులపై కొరడా ఝుళిపించిన తహసీల్దార్

భారీ మొత్తంలో ఇసుక డంపులు సీజ్
ఇసుక అక్రమ రవాణాను ఉపేక్షించేది లేదు

విశాలాంధ్ర - రేణిగుంట : మండలంలోని పలు ప్రాంతాల్లో రేణిగుంట మండల తహసీల్దార్ శివ ప్రసాద్ ఇసుక అక్రమ రవాణాపై ఆకస్మిక మెరుపు దాడులు నిర్వహించి భారీ మొత్తంలో ఇసుక డంపులను సీజ్ చేసారు. రేణిగుంట మండలం ఎస్.ఆర్. పట్టెడ పరిసర ప్రాంతాలలో బుధవారం రేణిగుంట మండల తహసీల్దార్ శివ ప్రసాద్ ఇసుక అక్రమ రవాణాపై ఆకస్మిక మెరుపు దాడులు నిర్వహించారు. శివ ప్రసాద్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా చేస్తే కారకులు ఎంతటివారైనా సరే వదిలేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ దాడులలో సుమారు 150 టిప్పర్లకు పైగా ఇసుక నిల్వలను సీజ్ చేసామని తెలిపారు. గత కొద్ది రోజులుగా ఈ ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని రహస్య సమాచారం అందిందని, కావున ఈ ఆకస్మిక దాడి నిర్వహించామని తెలిపారు. ఇంకా ఇసుక అక్రమ నిల్వలు ఎక్కడ ఉన్నాయో పరిశీలిస్తున్నామని తెలిపారు. అంతేకాక ఇప్పటి వరకు ఎంత ఇసుక అక్రమంగా తరలించారో కూడా నిపుణులతో అంచనా వేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి స్మగ్లర్లు సహజ వనరు అయిన ఇసుకను దోచేస్తున్నారన్నారు. ప్రభుత్వం రీచ్ లను కేటాయిస్తే దానికొక నిర్దిష్ట కొలమానం విధించి పద్ధతి ప్రకారం ఇసుక తవ్వకం చేయిస్తుందని అన్నారు. ఇసుకాసురులు ఇసుకను తవ్వడం వలన ప్రభుత్వం ఆదాయాన్ని కోల్పోవడమే కాక , నదీ పరివాహక ప్రాంతం పూర్తిగా దెబ్బతింటాయని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా వలన రైతులకు తీవ్ర ఇబ్బందులు ఉంటాయని తెలిపారు. భూగర్భ నీటి నిల్వలు అడుగంటి పోతాయని తెలిపారు. వరదలు ముంచెత్తి పంటలు నష్టపోతారని తెలిపారు. ఊరిలో విరివిగా ట్రాక్టర్లూ రోడ్ల పై తిరగడం వలన కాలుష్యంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు ఇరిగేషన్, మైనింగ్, పోలీసు శాఖలతో ఒక కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎంతటివారైనా సరే వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ దాడుల్లో డిప్యూటీ తాసిల్దార్ ప్రేమ్ కుమార్, ఆర్ ఐ దిలీప్, వీఆర్వోలు హేమంత్, సుందరం, సర్వేయర్లు సురేష్ యువ కృష్ణంరాజు, గాజులమండ్యం పోలీసులు కుమార్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

టిటిడి పాలనపై తుల్జా భవాని ఆలయ అధికారుల అధ్యయనం

విశాలాంధ్ర - తిరుమల : తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులకు అమలుచేస్తున్న పరిపాలన విధానాలను మహారాష్ట్రలోని ఉస్మానాబాద్ జిల్లా తుల్జాపూర్ లోని ప్రముఖ క్షేత్రమైన శ్రీ తుల్జా భవాని ఆలయ అధికారులు బుధవారం అధ్యయనం చేశారు. ముందుగా తిరుమల శ్రీవారి ఆలయాన్ని సందర్శించి క్యూలైన్ల నిర్వహణ, అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదాలు, ఆలయంలో భద్రత, పరిశుభ్రత చర్యలను పరిశీలించారు. అనంతరం అన్నమయ్య భవనంలో వివిధ విభాగాల అధికారులతో సమావేశమయ్యారు. ఆయా విభాగాల అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కార్యకలాపాలను వివరించారు. తిరుమలలో ఇంజినీరింగ్ విభాగం భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్న మౌలిక వసతులను తెలియజేశారు. పవన, సౌర విద్యుత్ ఉత్పత్తి, విద్యుత్ వినియోగాన్ని తెలిపారు. తిరుమలలో నీటి అవసరాల కోసం జలాశయాల నిర్వహణ, పంపింగ్, శుద్ధీకరణ, జలప్రసాద కేంద్రాలు తదితరాలను తెలియజేశారు. పోలీసుల సమన్వయంతో తిరుమలలో పటిష్టమైన భద్రత, కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం సీసీటీవీల ద్వారా భద్రత పర్యవేక్షణ గురించి చెప్పారు. లగేజీ, సెల్ ఫోన్ డిపాజిట్ కౌంటర్ల నిర్వహణ, డిపాజిట్ చేసి దర్శనానికి వెళ్లి వచ్చిన తర్వాత తిరిగి వాటిని అప్పగించే విధానాలను వివరించారు.అదేవిధంగా అన్నప్రసాదం కాంప్లెక్సులో భక్తులకు ఉచితంగా ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజన వసతి కల్పిస్తున్నామని తెలియజేశారు. అనంతరం శ్రీవారి సేవకుల సేవలు, ఎస్వీబీసీ, వసతి కల్పన విభాగం ద్వారా గదుల కేటాయింపు, ఎస్టేట్ విభాగం ద్వారా తిరుమలలో దుకాణాల కేటాయింపు, ఆస్తుల నిర్వహణ, లీజుకు ఇవ్వడం, దాతల విభాగం ద్వారా వివిధ ట్రస్టులు, విరాళాల సేకరణ, దాతలకు ప్రయోజనాల వర్తింపు తదితర అంశాలను టిటిడి అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉస్మానాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సచిన్ మాట్లాడుతూ శ్రీ తుల్జాభవానీ ఆలయాన్ని ప్రతి సంవత్సరం దాదాపు 80 లక్షల మంది భక్తులు సందర్శిస్తారని తెలిపారు. శరన్నవరాత్రి, చైత్ర పౌర్ణమి రోజులలో 15 లక్షల మంది ఆలయంలో పూజలు చేస్తారని చెప్పారు. మరాఠా చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ కులదేవత శ్రీ తుల్జాభవాని అన్నారు. శ్రీవారి ఆలయంలో రద్దీ నిర్వహణ, భక్తులకు అంది స్తున్న ఇతర సౌకర్యాలను అధ్యయనం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానాబాద్ జిల్లా కలెక్టర్, ఆలయ ట్రస్టు చైర్మన్ సచిన్ అంబాసే, తుల్జాపూర్ ఎమ్మెల్యే రాణాజగ్జీత్ సిన్హ పాటిల్, ఎస్పీ అతుల్ కులకర్ణి, సిఈఓ రాహుల్ గుప్తా, అదనపు ఎస్పీ మునిరామయ్య, టిటిడి ఎస్ఇ-2 జగదీశ్వర్ రెడ్డి, డిఇ ఎలక్ట్రికల్ రవి శంకర్ రెడ్డి, లైజాన్ అధికారి ఆనందరాజు, అన్నదానం ప్రత్యేకాధికారి శాస్త్రి, విజివోలు బాలిరెడ్డి, గిరిధర్, వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

మూడు ఆధ్యాత్మిక పుస్తకాల ఆవిష్కరణ

విశాలాంధ్ర - తిరుపతి : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన బుధవారం ఉదయం కల్పవృక్ష వాహన సేవలో టిటిడి ప్రచురణల విభాగం ఆధ్వర్యంలో ముద్రించిన మూడు గ్రంథాలను టిటిడిఈఓ ఏవి ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జెఈవో వీరబ్రహ్మం ఆవిష్కరించారు. అనంతరం రచయితలను శాలువతో సన్మానించి శ్రీవారి ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ప్రచురణల విభాగం ప్రత్యేకాధికారి డా.విభీషణ శర్మ పాల్గొన్నారు.'భారతీయ గణిత శాస్త్ర చరిత్ర 1 మరియు 2' అనే గ్రంథాలను డాక్టర్. రేమెళ్ళ అవధానులు రచించారు. శ్రీ శంకర బాలకృష్ణ దీక్షిత్ మరాఠ భాషలో రాసిన భారతీయ గణిత శాస్త్ర చరిత్రను డాక్టర్ రేమల్లె అవధానులు తెలుగులో అనువదించారు. సూర్యోదయం, సూర్యాస్తమయం సమయాలు, గ్రహణాలు, రాశి ఫలాలు, జననకాల లగ్నాలు, భవిష్యత్తును సూచించే సాముద్రికలు మొదలైనవి ఈ గ్రంథంలో వివరించారు. 'శ్రీమాతా వైష్ణో దేవి మహత్యం' అనే గ్రంథం ఎంఎంవి.సుబ్రహ్మణ్యం రచించారు. జమ్మూలోని కాట్రా నగరంలో త్రికోట పర్వతంపై సరస్వతీ, మహాలక్ష్మి, పార్వతి కలిసి శ్రీమాతా వైష్ణో దేవిగా వెలశారు. ఈ క్షేత్రాన్ని దర్శిస్తే భారతదేశంలోని క్షేత్ర మహత్యము తీర్థ ప్రాముఖ్యత తెలుస్తుంది.

అంగన్వాడీ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ విఫలం

విశాలాంధ్ర - తిరుపతి: అంగన్వాడీల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి తీవ్రంగా విమర్శించారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తిరుపతి జిల్లా ప్రథమ మహాసభలో కందారపు మురళి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సిఐటియు జిల్లా కార్యాలయం యశోదా నగర్ లో బుధవారం మహాసభ జరిగింది. ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీల సమస్యల పరిష్కారంలో తాను ముందు ఉంటానని, పదే పదే ప్రచారం చేశారని అధికారంలోకి వచ్చాక వారి గురించి పట్టించుకోవడం మానేశారని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షురాలు హెప్సిబా అధ్యక్షత వహించగా, సిఐటియు జిల్లా కోశాధికారి జి. బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు. మహాసభకు జిల్లాలోని 11 ప్రాజెక్టులకు చెందిన యూనియన్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నగరపాలక ప్రాథమిక పాఠశాల పట్నూలు వీధిలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - తిరుపతి: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగినది తదుపరి విద్యార్థులకు బహుమతుల ప్రధాన కార్యక్రమం ఈరోజు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మునికృష్ణ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వార్డు కార్పొరేటర్ బనవ గీత, తిరుపతి అర్బన్ మండల విద్యాశాఖ అధికారి హెచ్. ప్రభాకర్ రాజు హాజరు కావడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేటర్ గీత మాట్లాడుతూ విద్యార్థుల కు చదువుతోపాటు ఆటలు కూడా చాలా అవసరం అన్నారు. శారీరకంగా దృఢంగా ఉండాలంటే ఆటలు బాగా ఉపయోగపడతాయన్నారు.ఎంఈఓ ప్రభాకర్ రాజు గారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు . దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి అంటే అది కేవలం విజ్ఞానంతోనే సాధ్యం అన్నారు .అందుకనే ప్రతి విద్యార్థి కూడా ఇష్టపడి కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు అదేవిధంగా నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చాలా చక్కగా సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అతిథుల ద్వారా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగినది . ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ తన పిల్లలను ఈ పాఠశాలలో చదివిస్తున్న ఎ .పద్మజ గారు బహుమతులను ఉచితంగా అందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జయంతి, హేమమాధురి, కృష్ణవేణి, విద్యార్థులు ,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం పనులను వేగవంతం చేయండి :కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి తుడా మైదానం ప్రక్కన జరుగుతున్న ఇండోర్ స్టేడియం పనులను వేగవంతం చేయాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్, తిరుపతి స్మార్ట్ సిటీ ఎం.డి అనుపమ అంజలి అన్నారు. ఇండోర్ స్టేడియం పనులను బుధవారం ఆమె పరిశీలించారు. పనులు చాలా ఆలస్యం అవుతున్నాయని కాంట్రాక్టర్‌కి చెబుతూ సకాలంలో పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా కమిషనర్ అనుపమ అంజలి మాట్లాడుతూ 6 కోట్ల రూపాయాలతో స్మార్ట్ సిటీ నిధులతో నిర్మిస్తున్న ఈ ఇండోర్ స్టేడియంలో షటిల్, కబాడి, బాస్కెట్ బాల్, జిమ్నాయిజం కోర్టులు ఆటలు ఆడేందుకు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ ఇండోర్ స్టేడియం అందుబాటులోకి వస్తే క్రీడాకారులకే కాకుండ తిరుపతి ప్రజలకు కూడా ఓక మంచి ఇండోర్ క్రీడా సముదాయం ఉత్సహాన్ని కల్గిస్తుందని కమిషనర్ అనుపమ తెలిపారు. వచ్చే రెండు నెలల్లోపు ఈ స్టేడియంను క్రీడాకారులకు, ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు పనులు పూర్తి చేయాలని సంబందిత కాంట్రాక్టర్లకు తెలిపినట్లు కమిషనర్ అనుపమ వివరించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఏయికామ్ సంస్థ భాలాజీ, సంబందిత కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

మాంసపు వ్యర్థాలపై దుకాణదారులకు అవగాహన

విశాలాంధ్ర- పులిచెర్ల- కల్లూరు: మాంసపు వ్యర్థాలపై దుకాణదారులకు ప్రత్యేక అవగాహన నిర్వహించినట్లు సర్పంచ్ ఎస్.ఏ షూకూర్ తెలిపారు. పులిచెర్ల మండలం కల్లూరు పంచాయతీ పరిధిలోని మాంసపు దుకాణదారులకు బుధవారం వ్యర్థాల వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాంసపు దుకాణాల నుంచి వచ్చే వ్యర్థాలు ఊరి బయట ఎక్కడపడితే అక్కడ వేయకూడదని వ్యర్థ పదార్థాల వల్ల ప్రజలకు కలిగే నష్టాలు గురించి వివరించారు. అనంతరం మాంసపు వ్యర్థాల వల్ల ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి యుగంధర్ ,మాంసపు దుకాణదారులు పాల్గొన్నారు.

బంగారమ్మ ఆలయ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోని గ్రామదేవత శ్రీ బంగా రమ్మ ఆలయం బుధ వారం హుండీ లెక్కింపు చేయగా 1,47,340 నగర్ వచ్చిందని ఆలయ అధ్యక్షుడు కె ప్రసాద్ తెలిపారు. వచ్చిన నగదును ఆలయ అభివృద్ధికి ఉపయోగిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలోఆలయ ఉపాధ్యక్షులు రంగనాథ మొదలి, కార్యదర్శి చంద్రశేఖర్ పిల్లై, రాజశేఖర్ పాల్గొన్నారు

నేడు గడప గడప కార్యక్రమం

విశాలాంధ్ర- పాలసముద్రం : నేడు మండలంలోని కృష్ణ జమ్మాపురం లో డిప్యూటీ సీఎం నారాయణస్వామి గడప గడప కార్యక్రమం లో పాల్గొంటారని ఎంపీడీవో విద్యావతి తెలిపారు అదేవిధంగా వనదుర్గాపురం నుండి బెంగళూర్ చిత్తూరు నుండి వనదుర్గాపురం ఆర్టీసీ బస్ సర్వీసులను మంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు.

నేడు శ్రీకాళహస్తిలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్రీయ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం శ్రీకాళహస్తి పట్టణంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఆ సమితి పొదుపు సంఘాల సంచాలకులు వి.నాగరాజు తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాస్, శ్రీ అరవింద్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఈ శిబిరం జరుగుతుందన్నారు. ఉదయం 9నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఈవైద్య శిబిరం ఉంటుందని నాగరాజు తెలిపారు. 50ఏళ్లు పైబడిన స్త్రీలు,పురుషులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. శిబిరానికి వచ్చేవారు తప్పక తమ ఆధార్ కార్డును తీసుకొని రావాలన్నారు. అదేవిధంగా ఆపరేషన్లు అవసరమని గుర్తించిన వారు అదే రోజున ఆస్పత్రికి వెళ్లడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఈ ఆపరేషన్లు ఉచితంగా చేస్తామన్నారు.

తొట్టంబేడు ఐసీడీఎస్ ప్రాజెక్టును మార్చడం ఆపాలి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు ఐసీడీఎస్ ప్రాజెక్టును పిచ్చాటూరు ప్రాజెక్టుకు మార్చడాన్ని వ్యతిరేకిస్తున్నామని ఏపీ ప్రగతిశీల అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఐఎఫ్ టీయూ అనుబంధం) జిల్లా అధ్యక్షురాలు గుడ్లూరు భారతి డిమాండు చేశారు. ఈ మేరకు ఆమె బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తొట్టంబేడు నుంచి పిచ్చాటూరు ప్రాజెక్టుకి సమావేశాలకు వెళ్లి రావాలంటే సుమారు 40 నుంచి 50 కి.మీ దూరం వరకు ఉంటుందని... ఇది మహిళలకు చాలా ఇబ్బందిగా ఉంటుందని తెలిపారు. శాస్త్రీయంగా చూశామంటే శ్రీకాళహస్తి ప్రాజెక్టులో తొట్టంబేడు మండలాన్ని విలీనం చేస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. పరిపాలన సౌలభ్యం కోసం చేసే ప్రభుత్వ నిర్ణయాలు అంగన్ వాడీ మహిళలు ఇబ్బంది పడకుండా ఉండడానికి ప్రయత్నం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తొట్టంబేడు ప్రాజెక్టును రద్దు చేస్తే శ్రీకాళహస్తి ఐసీడీఎస్ ప్రాజెక్టులో కలపడం వల్ల ఉపయోగం ఉంటుందని ఆమె తెలిపారు.

వేడుకగా ఆకాశ దీపం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానం అమావాస్య కార్తీకమాసం సందర్భంగా ఆకాశ దీపం బుధవారం ఆలయ చైర్మన్ ఆధ్వర్యంలో వేడుకగా జరిగింది. శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానంలో అమావాస్య కార్తీకమాసం సందర్భంగా సాయంత్రం ఉంజల సేవ మండపం వద్ద దేవస్థానం ఆకాశ దీపాన్ని శ్రీకాళహస్తి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు వెలిగించారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో ఆలయ అధికారులు టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు రాజు, వేద పండితులు అర్ధగిరి శర్మ, అర్చకులు చందు స్వామి, బోర్డు సభ్యులు, ప్రత్యేక ఆహ్వాన సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా షేక్ సిరాజ్ బాషా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా వక్ఫ్ భోర్డు చైర్మన్ గా శ్రీకాళహస్తికి చెందిన వైసీపీ నేత షేక్ సిరాజ్ బాషాను నియమించారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షులుగా నియమించబడిన సిరాజ్ బాషాను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా సిరాజ్ బాషా మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు తిరుపతి జిల్లా చైర్మన్‌గా తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి సహకారంతో వక్ఫ్ బోర్డు అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఏపీలో వక్ఫ్ ఆస్తులు, భూముల పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు తమ పాలకవర్గం కృషిచేస్తుందన్నారు.

అక్కారంపల్లి మాస్టర్ ప్లాన్ రోడ్డు పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి: నగరపాలక సంస్థ పరిధిలోని అక్కారంపల్లి వద్ద ఏర్పాటు చేస్తున్న మాస్టర్ ప్లాన్ రోడ్డు పనులను జోరువానలో సైతం కమిషనర్ అనుపమ అంజలి పరిశీలించారు. బుధవారం మధ్యాహ్నం కార్పొరేటర్ ఆదం రాధాకృష్ణ రెడ్డి, అదనపు కమిషనర్ సునీత, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలసి అక్కారంపల్లి స్కూల్ వద్దకు చేరుకుని మాస్టర్ ప్లాన్ వెళుతున్న మార్గంలో ఉన్న నిర్మాణాలను పరిశీలించారు. ఇల్లు కోల్పోతున్న వారికి వెంటనే టిడిఆర్ బాండ్లు అందించాలన్నారు. ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు సమన్వయం చేసుకుని రోడ్డు ఏర్పాటు చేసి గ్రావెల్ తో నింపి వాహనాల రాకపోకలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డి.ఈ. విజయకుమార్ రెడ్డి, ఏసిపి బాలసుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

శ్రీకాళహస్తిలో పనిచేయడం పూర్వకాలపు సుకృతం

- న్యాయమూర్తి రాఘవేంద్ర

పదోన్నతిపై వెళుతున్న న్యాయమూర్తి రాఘవేంద్రరావుకు ఘన సన్మానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తిలో పనిచేయడం పూర్వకాలపు సుకృతంగా న్యాయమూర్తి రాఘ వేంద్ర తెలిపారు. శ్రీకాళహస్తి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర పదోన్నతి పై పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జిగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ వీరికి సన్మానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జ్ బేబీ రాణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి నరేంద్రరెడ్డి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాడుపురూ ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ తరపున శాలువాకప్పి, జ్ఞాపికలు అందించిసన్మానంచేశారు. అలాగే తోటి న్యాయవాదులు కూడా సాల్వలు, పూలమాలలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. న్యాయమూర్తి బేబీ రాణి మాట్లా డుతూ రాఘవేంద్ర పదోన్నతులలో వెళ్లడంచాలా సంతోషంగా ఉందని, అలాగే వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే వారి నాన్న జడ్జిగా ఉండేటప్పుడు నేను జూనియర్ జడ్జ్ పని చేసినప్పుడు వారి దగ్గర ఎన్నో నేర్చుకున్నాను అని పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. అలాగే వీరు కూడా ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు. న్యాయమూర్తి రాఘవేంద్రరావు మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో పనిచేయడం పూర్వకాలపు సుకృతం అని తెలిపారు. అలాగే బార్ అసోసియేషన్ మా కుటుంబం సభ్యుల వలె మెలిగి మాకు ఎంతో సహకారాలు అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఎన్నో కేసుల్లో తోటి న్యాయమూ ర్తులు, న్యాయ వాదులు యొక్క సహ కరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ప్రెసిడెంట్ ప్రసాద్ మాట్లాడుతూ అందరితో కలిసిపోయే మంచి స్వభావం కలిగిన వ్యక్తి జడ్జి పదోన్నతితో వెళ్లడం చాలా సంతోషంగా ఉండటమే కాకుండా ఇంకొన్ని రోజులు శ్రీకాళహస్తిలో పనిచేసివుంటే మా న్యాయవాదులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

వెస్ట్ రైల్వేస్టేషన్ రోడ్డు ప్రజలకు ఎంతో ఉపయోగకరం

: ఎమ్మెల్యే భూమన, ఎంపీ గురుమూర్తి

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి వెస్ట్ రైల్వే స్టేషన్ ముందర నుండి క్యావంస్ స్కూల్ వెనుక వైపుగుంట పద్మావతి హైస్కూల్ ముందర రోడ్డులో కలిసే ప్రతిపాదిత రోడ్డు రావడం వలన ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దెల గురుమూర్తి అన్నారు. పడమర రైల్వే స్టేషన్ ముందర నూతనంగా ఏర్పడే రహదారి యొక్క స్థలాన్ని ఎమ్మెల్యే భూమనతో కలిసి ఎంపీ గురుమూర్తి బుధవారం సాయంత్రం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెస్ట్ రైల్వే స్టేషన్ కు వెళ్లే ప్రజలకు, అక్కడే వున్న రైల్వే కుటుంబాలకు, అదేవిధంగా ఎస్వీ యూనివర్సిటీలో ఏదైనా పెద్ద స్థాయిలో క్రీడలు, సమావేశాలు జరిగినప్పుడు ప్రజల రాకపో కలకు ఎంతో ఉపయోగకరంగా ఉండేలా ఈ రహదారి నిర్మాణం ఉంటుం దన్నారు. స్థానిక కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏరియా డెవెలప్‌మెంట్లో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి ప్రతిపాదించిన ఈ రోడ్డును నిర్మించడం వలన వలన వెస్ట్ రైల్వే స్టేషన్ కి మరింత ఖ్యాతి రావడంతోబాటు ప్రజలకు చాలా సౌకర్యవంతంగా వుంటుందన్నారు.

2వ రోజు "వార్డు నిద్ర" కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, , మాజీ మంత్రి

విశాలాంధ్ర - వెంకటగిరి : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు.ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆశాజ్యోతి నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్త "వార్డు నిద్ర" కార్యక్ర మంలో భాగంగా. మంగళవారం రాత్రి... తిరుపతి జిల్లా, వెంకటగిరి నియోజకవర్గ, వెంకటగిరి మున్సి పాలి టీ పరిధిలోని 25వ వార్డులో రెండవ రోజు "వార్డు నిద్ర" కార్యక్రమంలో పాల్గొన్నారు. అవార్డులోని ఇంటింటికి వెళ్లివారి సమస్యలను తెలుసు కుం టూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఎలా ఉన్నారు.ఇప్పటి జగన్ ప్రభుత్వంలో ఎలా ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. ఇప్పుడు పేద, మధ్య తరగతి ప్రజలు జగన్ పాలనలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో అవార్డు ప్రజలకు వారు వివరించారు. అనంతరం అవార్డు ప్రజలతో కలిసి మాజీ ఎమ్మెల్యేలు శ్రీ.కురుగొండ్ల రామకృష్ణ శ్రీ.పరసా వెంకటరత్నం మరియు స్థానిక నాయ కులు భోజనం చేశారు.అనంతరం అవార్డులో మాజీ ఎమ్మెల్యే, వెంకట గిరి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ.కురుగొండ్ల రామ కృష్ణ, మాజీ మంత్రి వర్యులు, ప్రస్తుత టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే పరసా వెంకటరత్నం బస చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి వెంకటగిరి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరామదాసు గంగాధర్, వెంకటగిరి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తీరం రాజేశ్వరరావు, తిరుపతి పార్లమెంటు కార్యనిర్వ కార్యదర్శి అవ్వారు సత్యనారాయణ, వెంకటగిరి నియోజకవర్గ అధ్యక్షులు మంకు ఆనంద్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కె వి కె ప్రసాద్ ఎస్సీ నాయకు లు మచ్చల వేణు, సుధాకర్,రాష్ట్ర,పార్లమెంటుఅనుబంధ కమిటీ కార్యద ర్శులు, పాల్గొన్నారు.

ఎస్‌విబిసి చైర్మన్‌కు పెళ్లి పత్రికను అందజేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి సంస్థానాధీశులు వి.రాం ప్రసాద్ యాచేంద్ర యస్‌విబిసి చైర్మన్ వివి.సాయికృష్ణ యాచేంద్ర వివాహ ఆహ్వాన పత్రికను అందజేసిన సూళ్లూరుపేట యం.యల్.ఎ కె .సంజీ వయ్య.

పవన శ్రీ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - చంద్రగిరి: దీపావళి పండుగ సందర్భంగా చంద్రగిరి ఆకుతోట వీధిలో టపాకాయలు కాలుస్తూ గాయపడి వేలూరు సిఎంసి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందిన నాగేశ్వరరావు కుమార్తె పవన శ్రీ కుటుంబానికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. ఎమ్మెల్యే సొంత నిధులతో 20 వేల రూపాయలు, స్థానిక సర్పంచ్ రూప రామమూర్తి దాతృత్వంతో రూ. 5000 ఎంపీపీ హేమేంద్ర కుమారి చేతుల మీదుగా నాగేశ్వరావు కు అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి మాట్లాడుతూ, నాగేశ్వరావు కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. వేలూరు సీఎం సి హాస్పిటల్ లో ఖర్చయిన ఎనిమిది లక్షల రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఇప్పించేందుకు ఎమ్మెల్యే ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మాధవరెడ్డి బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, సర్పంచ్ రూప రామ్మూర్తి, వైసిపి నాయకులు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, గోవర్ధన్ గుప్తా, ఇతర నాయకులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో కోతులు బెడద

విశాలాంధ్ర- వెంకటగిరి: వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని 25 వార్డులలో కోతుల బెడద ఎక్కువగా ఉంది పశువులు పందులపై కుక్కలపై నామమాత్రపుచర్యలుతీసుకున్నమున్సిపల్అధికారులుకోతులనువదిలేశారు.

వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

కూరగాయల అలంకారంలో శివునికి పూజలు

విశాలాంధ్ర -చంద్రగిరి: కార్తీక మాసం చివరి రోజు కావడంతో చంద్రగిరిలో ప్రజలు ఫలాలయాల్లో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ముఖ్య ంగా శివాలయాలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివునికి పూజలు చేశా రు మహిళలు పిండి దీపాలు వెలిగించి శివుని పూజించారు. చంద్రగిరి శ్యా మలంబ సమేత మల్లేశ్వరస్వామిఆలయంలో,తొండవాడఅగస్త్యేశ్వర స్వామి ఆలయంలో శివదర్శనంకోసంభక్తులుపెద్దసంఖ్యలోవిచ్చేశారు. అలాగే చంద్రగిరి కొత్తపేటలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో విశేషంగా పూజలు జరిపారు. పరమేశ్వరుని కూరగాయల అలంకారంలో అమర్చినీలకంఠునికిపూజలుచేశారుసాంప్రదాయపద్ధంగాపూజనిర్వహించారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో విశేష పూజలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : దక్షిణ కైలాసం శ్రీకాళహస్తి ఆలయంలో కార్తీకమాసం చివరి రోజు విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలోని స్వామివారి ఆలయం వద్ద కలశస్థాపన పూజలు చేసి హెరీమ పూజలను వేదమంత్రోచ్చారణలతో నిర్వహించారు. ప్రధాన కలశ జలాలతో స్వామి అమ్మవార్ల మూల విరాట్లకు విశేష అభిషేక జరిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు దంపతులు, ఆలయ ఈవో సాగర్ బాబు దంపతులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

ప్రత్యేక హెూదా -విభజన హామీల చట్టం అమలు చేయడంలో

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- విభజన హామీల సాధనకోసం ఢిల్లీలో జరుగుతున్న ఆందోళనకు మద్దతుగా ఆర్డీవో కార్యాలయం వద్దధర్నా

విశాలాంధ్ర-తిరుపతి: ప్రత్యేక హెూదా -విభజన హామీల చట్టం అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దొందు దొందేనని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానా యుడు విమర్శిం చారు .బైరాగిపట్టెడలో గల సిపిఐ జిల్లా కార్యా లయంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ప్రత్యేక హెూదా మరియు విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయ న ప్రసంగించారు .అలాగే సిపిఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ఏ.రామానాయుడు ఆర్పిఐ రాష్ట్ర అధ్యక్షుడు అంజయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు మాంగంటి గోపాల్ రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి. అమాద్మీ పార్టీ అధ్యక్షులు నగేష్ ప్రసంగించారు . వీరందరూ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని. చట్టాన్ని అమలు చేయకు ండా తన సొంత అజెండాను అమలుప రుస్తోందని. విభజనచట్టంలో హామీలు. అమలు చేయడం లేదని అందులో ఉన్న కడప ఉక్కు ఫ్యాక్టరీ కానీ. పోలవరం ప్రాజెక్టు నిధులు కేటాయించడంలో గాని. మన జిల్లాలో ఉన్న మన్నవరం ఫ్యాక్టరీని అభివృద్ధి పరచడంలో గాని .విశాఖ రైల్వే జోన్ సాధించడంలో కానీ. సీఆర్ఎస్ అభివృద్ధికి గానీ నిధులు కేంద్రం నుండి సాధించడంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్సార్‌పార్టీపూర్తిగా విఫలమైందని విమర్శించారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కేసులకు భయపడి బిజెపిని పల్లెత్తు మాట మాట్లా డటం లేదని. రాష్ట్రంలో ఉన్న తెలుగుదేశం. వైఎస్ఆర్ పార్టీలు బిజెపిని విమర్శించాలన్న. గట్టిగా అడగాలన్నా భయపడుతున్నారన్నారు. అందుకోసం ప్రత్యేక విభజన హామీల సాధన సమితి దేశ రాజధాని నడిబొడ్డులో. ఢిల్లీ మహానగరంలో ఈనెల 26వ తేదీన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది దానికిమద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని పిలు పునివ్వడం జరిగిందని అందులో భాగంగా తిరుపతి ఆర్డీఓ కార్యాలయం వద్ద సాధన సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్ర మాన్ని నిర్వహిస్తామని ఈ రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించిందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ప్రజాసంఘాల నాయకులు -ఏఐటీ యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ .నగరకార్యదర్శి ఎన్.డి రవి. చంద్రశేఖర్‌రెడ్డి .సర్దార్‌శివ.నాగరాణి.శివ.కేవైరాజా. శ్రీరా ములు. శ్రీని వాసులు. ఏపీ బాల.నాయుడు. సిపిఎం ప్రజా సం ఘాల నాయకులు సుబ్రహ్మణ్యం. ఆర్.లక్ష్మి. వేణు.రాధాకృష్ణ. మురళి .కాంగ్రెస్‌పార్టీనా యకులు మాగంటిగోపాల్‌రెడ్డి .ఆర్పిఐ రాష్ట్ర నాయకులు అంజయ్య.ఆమ్ ఆద్మీపార్టీనాయకులు నగేష్ తదితరులు పాల్గొన్నారు

ప్రజలు ఇబ్బందులు పడకూడదు: ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: గత కొన్ని రోజులుగా వర్షాలు పడుతున్నాయి.. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకూడదు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు దృష్టి సాదించాలని ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి కోరారు. చంద్రగిరి మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి అధ్యక్షతన బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో పలువురు ప్రజా ప్రతినిధులు సమస్యలను ఏ కరువు పెట్టారు. సమస్యలు పరిష్కరించడంలో అధికారులు వైఫల్యం చెందుతున్నారని ప్రజా ప్రతినిధులు ఎంపీపీ దృష్టికి తీసుకుని వచ్చారు. అజెండా ప్రకారం సమావేశంలో పలు శాఖల అధికారుల పనితీరు అభివృద్ధిపై చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

పాన్ బ్రోకర్స్ సేవలు అభినందనీయం : డీఎస్పీ

విశాలాంధ్ర - గూడూరు : రోడ్డు ప్రమాదంలో గాయపడి అనారోగ్యంతో బాధపడుతున్న అఖిల్ కు ఆర్థిక సహాయం అందించేందుకు గూడూరు జ్యువలరీ అండ్ పాన్ బ్రోకర్స్ అసోసియేషన్ ముందుకు రావడం అభినందనీయమని గూడూరు డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. గూడూరు పట్టణంలోని సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో బుధవారం జ్యావలరీ అండ్ పాన్ బ్రోకర్ అసోసియేషన్ దాతృత్వంతో రోడ్డు ప్రమాదంలో గాయపడి అనారోగ్యంతో ఉన్న అఖిల్ కు 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా అఖిల్ కు అందించారు. ఈ సందర్భంగా డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడి సర్జరీకి ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న అఖిల్ కు ఆర్థిక సహాయం అందించేందుకు జ్యువలరీ అండ్ వర్క్స్ అసోసియేషన్ సభ్యులు ముందుకు రావడం అభినందనీయమని, తోటి వారి కష్టం వచ్చినప్పుడు ఒకరికొకరు సహాయం అందించుకోవడం శుభపరిణామమని తెలిపారు. సేవా కార్యక్రమాలకు మా వంతు సహకారం అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, అసోసియేషన్ గౌరవాధ్యక్షులు సోమిశెట్టి చెంచురామయ్య, సొల్లేటి సురేష్, తాళంకి సురేష్ పాల్గొన్నారు.

తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డ్ వైస్ చేర్మెన్‌గా అబ్దుల్ గఫూర్

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో గూడూరు శాసన సభ్యులు వెలగపల్లి వరప్రసాద్ రావు నాయకత్వంలో తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డ్ చేర్మెన్ గా సిరాజ్ బాషా, తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డ్ వైస్ చేర్మెన్ గా సయ్యద్ అబ్దుల్ గఫూర్ ను నియమిస్తూ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు ఖాదర్ బాషా నియామక పత్రాలను అందించారు. గూడూరు పట్టణ వాసి సయ్యద్ అబ్దుల్ గఫూర్ నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులుగా, పట్టణ షాదీమంజిల్ కమిటీ చైర్మన్ గా సేవలందిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఖాదర్ బాష తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డ్ వైస్ చైర్మన్ గా నియమించారు. దీంతో గఫూర్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఖాదర్ బాషాలకు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. వైసీపీ ప్రభుత్వం మైనారిటీల పక్షపాతి అన్నారు.

గూడూరు రోటరీ క్లబ్ కు ఇంటర్నేషనల్ అవార్డు

విశాలాంధ్ర - గూడూరు : ప్రజా ప్రయోజన కరంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను పరిశీలించి ప్రతి సంవత్సరం రోటరీ క్లబ్ ప్రతిష్టాత్మకంగా అవార్డులను అందజేస్తుందని ఈ క్రమంలో గూడూరు రోటరీ క్లబ్ శాఖ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3160 మాజీ గవర్నర్ మునిగిరీష్ అన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని రోటరీ భవన్లో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021-22 సంవత్సరానికి సంబంధించి గూడూరు రోటరీ క్లబ్ శాఖ అవార్డుకు ఎంపికయిందన్నారు. రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3160 పరిధిలో 80 క్లబ్బులు ఉన్నాయన్నారు. వీటిలో ప్రతి సంవత్సరం 4, 5 క్లబ్ లను వాటి పనితీరు ఆధా రంగా అవార్డులకు ఎంపిక చేస్తారన్నారు. గూడూరు రోటరీ క్లబ్ వారు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఆధారంగా అవార్డుకు ఎంపిక అయిందన్నారు.అందుకు సహకరించిన రోటరీ క్లబ్ సభ్యులకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీ నేత సుబ్బయ్యకు పరామర్శ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు ఎస్టీ సెల్ అధ్యక్షులు సుబ్బయ్యను శ్రీకాళహస్తిలోని ఆయన స్వగృహంలో బుధవారం పలువురు నేతలు పరామర్శించారు. సుబ్బయ్యపై ఇటీవల కొందరు వైసీపీ నేతలు కేసు పెట్టారు. అతనికి బెయిల్ రావడంతో పరామర్శించడానికి వారు వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వైసీపీ అధికారంలోకి వచ్చాక టీడీపీ నేతలపై అక్రమ కేసులు బనాయించడం పరిపాటిగా మారిందన్నారు. వారు ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారన్నారు. వైసీపీ నేతలు చెప్పినట్లు పోలీసులు వ్యవహరిస్తున్నారని వారు ఆరోపి ంచారు. టీడీపీ నేతలందరూ ఐకమత్యంగా ఉంటూ వైసీపీ నేతలను ఎదుర్కోవాలని చెప్పారు. ప్రజల హక్కులను కాలరాస్తున్న వైసీపీ నేతలకు ప్రజలే తగు గుణపాఠం చెప్పాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎం.దారునాయక్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కళావతి, రాష్ట్ర ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి విజయ్ కుమార్ నాయక్, చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సుధాకర్ నాయక్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి మనోహర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు భోజనం పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : రమేష్ నాయుడు పుట్టిన రోజు సందర్భంగా వారి కుమారుడు వై. మోహన్ నాయుడు దాతృత్వంతో గూడూరు పట్టణం గమల్లపాలెంలోని మై ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేప్మా, మునిసిపాలిటీ నిర్వహిస్తున్న నిరాశ్రయుల వసతి గృహంలోని నిరాశ్రయులకు బుధవారం మధ్యాహ్నం భోజనం, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు శ్రీనివాసులు, శ్రీహరి బాబు, గౌతమ్, పేపళ్ళ అమరయ్య నాయుడు, శివ ప్రసాద్,వనీష్, హస్వంత్, యునైటెడ్ ఫోరమ్ గౌరవాధ్యక్షులు షేక్ ఇబ్రహీం, వసతి గృహ సిబ్బంది రాహుల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో కుండపోత వర్షం - కలుజులు పారుతున్న చెరువులు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం అల్పపీడనంగా మారి మండలంలో బుధవారం కుండపోత వర్షం కురిసింది. వర్షపాత 36:6 మీ మీ నమోదైంది. నైరుతి బంగాళాఖాతం, దక్షిణాంధ్ర, ఉత్తర తమిళనాడు తీరం సమీపంలో కొనసాగుతుంది.మరోవైపు అల్పపీడనం ప్రభావంతో తిరుపతి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. సాయంత్రానికి ఈదురు గాలులతో వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భవతులు, వణికిపోతున్నారు,అల్పపీడన ప్రభావంతో మండలంలో పలు చెరువులకు వర్షపు నీరు చేరడంతో చెరువుల కలుజులు ఉద్రిక్తంగా పారుతున్నయి,

విశాలాంధ్ర **తిరుపతి జిల్లా**

గ్రామ స్వరాజ్యం సచివాలయ వ్యవస్థతోనే సాధ్యం

ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం : తిరుపతి రూరల్ ఎంపీపీ మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర- వేదాంతపురం: జాతిపిత గాంధీ మహాత్మగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం రాష్ట్రంలో సీఎం జగనన్న అమలు చేస్తున్న సచివాలయ వ్యవస్థ ద్వారానే సాధ్యమవుతుందని తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామీణ అభివృద్ధికి పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపే తం చేయడంతో పాటు సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేర్చడంలో సీఎం జగనన్న సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. బుధవారం వేదాంతపురం పంచాయతీలో రెండో రోజు గడప గడపకు మహా పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ తోట చిరంజీవి రెడ్డి, ఉప సర్పంచ్ చెరుకుల జనార్ధన్ యాదవ్ ఆధ్వర్యంలో ఎంపీపీకి గజ మాలలతో ఘనంగా స్వాగతం పలి కారు. అనంతరం మహిళలు హారతులు పట్టి తమ కాలనీలోకి ఆహ్వానం పలికారు. వర్షపు జల్లులతో పాటు ప్రజలు పూల జల్లులు కురిపించారు. అంతకుముందు బాణసంచా పేలుళ్లతో మోత మోగిం చారు. ముందుగా వినాయక నగర్ ఆంజనేయస్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఎంపీపీ వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్క రికీ పథకాలు అందుతు న్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ పర్యటించిన వినాయక నగర్, బాయమ్మతోటలో ప్రజలు కూడా పథకాల అమలు తీరు పట్ల సంతృప్తి వ్యక్తంచేశారు. వినాయక నగర్‌లో తోపుడు బం డిపై ఎంపీపీ టిఫిన్ చేస్తూ.. వ్యాపారస్తురాలితో ముచ్చటించారు. ప్రతి ఒక్కరికీ ఇళ్లు: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ జగనన్న ఇళ్లు ఇప్పించే దిశగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కృషిచే స్తున్నారని ఎంపీపీ మోహిత్ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, సర్పంచ్ తోట చిరంజీవిరెడ్డి,ఉపసర్పంచ్ చెరుకుల జనార్ధన్ యాదవ్, ఎంపీటీసీ చెరుకుల కృష్ణవేణి, డివిజన్ అధ్యక్షుడుచంద్రశేఖర్‌రెడ్డి,చంద్రముదిరాజు,గంగిరెడ్డి,రవిరెడ్డి,ప్రేమ్‌కుమార్,పార్థ సారథి పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేసిన మోడీపై 26న ఢిల్లీలో యువగర్జన

విశాలాంధ్ర - తిరుపతి: దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తా నని మోసం చేయడంతో విసిగిపోయిన నిరుద్యోగులు చలో ఢిల్లీ కార్యక్రమానికి బయలుదేరి 26న ఢిల్లీలో యువగర్జన నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి తెలిపారు . ఢిల్లీకి వెళుతున్న విద్యార్థి యువకులకు సెండ్ ఆఫ్ ఇచ్చిన సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ మోడీ అధి కారంలోకి వచ్చి 8 ఏళ్ల గడుస్తున్నా ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తాను అన్న మోడీ మాట తప్పి నిరుద్యోగులను నిలువునా మోసం చేయడం మంచిది కాదన్నారు నరేంద్ర మోడీ అరాచక పాలనపై సమర శంఖం పూరించడానికి యువ గర్జన పేరుతో నిరుద్యోగ యువకులందరూ మోడీ పై తాడోపేడో తేల్చుకోవడానికి సిద్ధమయ్యారని అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా పోలవరం ప్రాజెక్టుకు నిధులు అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వకుండా మోసం చేయడం మోడీకి తగదు అన్నారు 26న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే మహా ధర్నా జయప్రదం కావాలని ఆయన ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి సతీష్ కుమార్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులువి.ఉదయ్ కుమార్ ,బండి చలపతి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం. రామకృష్ణ ,కత్తిరవి ఏఐఎస్ఎఫ్ విద్యార్థినుల విభాగం రాష్ట్ర కో కన్వీనర్ చిన్నం ప్రీతి తదితరులు పాల్గొన్నారు .

తొట్టంబేడు ఐసీడీఎస్ ప్రాజెక్టును కొనసాగించాలి

-కలవగుంట భరత్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు ఐసీడీఎస్ ప్రాజెక్టును కొనసాగించాలని వైసీపీ నేత కలవగుంట భరత్ రెడ్డి డిమాండు చేశారు. తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తొట్టంబేడు ఐసీడీఎస్ పరిధిలో తొట్టంబేడులో 80, బుచ్చినాయుడు కండ్రి గలో 59, కేవీబీపురంలో 61 మొత్తం 200 అంగన్ వాడీ కేంద్రాలు ఉన్నాయన్నారు. వీటిలో బుచ్చినాయుడుకండ్రిగను సూళ్లూరుపేటకు కలిపి... మిగిలిన తొట్టంబేడు, కేవీబీపురం మండలాల్లోని అంగన్ వాడీ కేంద్రాలను పిచ్చాటూరు కొత్త ప్రాజెక్టులోకి విలీనం చేశారన్నారు. శ్రీకాళహస్తిలో ఒక భాగమైన తొట్టంబేడును పిచ్చాటూరులోకి కలపడం శాస్త్రీయం కాదన్నారు. తొట్టంబేడు నుంచి పిచ్చా టూరు వెళ్లాలంటే 40కి.మీ.కు పైగా ప్రయాణించ వలసి ఉంటుందన్నారు. వెంకటగిరి మండలానికి సమీ పం వరకు తొట్టంబేడు మండల గ్రామాలుఉన్నాయి. మండలంలోని కాసరం ప్రాంతం నుంచి పిచ్చాటూరు వెళ్లాలంటే 60కి.మీ.కు పైగా ప్రయాణించ వలసి ఉంటుందని ఆయన చెప్పారు. అంగన్ వాడీ కార్యకర్తలకు తరచూ సమావేశాలు ఉంటాయని.... ఇంత దూరం వారు వెళ్లాలంటే చాలా కష్టమన్నారు. తొట్టంబేడులో ఏడాది కిందటే రూ. లక్షలు వెచ్చించి ఐసీడీఎస్ కార్యాలయానికి నూతన భవనం నిర్మించారన్నారు. ప్రాజెక్టు మారిస్తే ఇది వృథా అవుతుందన్నారు. ఈ ప్రాజెక్టును ఇక్కడే కొనసాగించే విధంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాం అని,అంగన్వాడి కార్యకర్తలు అధైర్య పడవద్దు అన్నారు. ఒకవేళ కొనసాగించడానికి వీలు కాకపోతే తొట్టంబేడు మండలంలోని అంగన్ వాడీ కేంద్రాలను శ్రీకాళహస్తి ప్రాజెక్టులోకి కలపాలన్నారు. భవిష్యత్తును, అంగన్ వాడీ కార్య కర్తల కష్టాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు. ప్రజాప్రతినిధులు సరైన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరుకున్నారు.

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి : వి.రాజశేఖర్

విశాలాంధ్ర - రేణిగుంట : యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటు మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని క్రైమ్స్ ప్రీవెన్షన్ సెల్ జిల్లా చైర్మన్ వల్లూరి రాజశేఖర్ తెలిపారు. హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అఫ్ ఇండియా, నేషనల్ చైర్మన్ తాల్లూరి ప్రసన్న కుమార్ ఆదేశాల మేరకు రేణిగుంట కు చెందిన వల్లూరి రాజశేఖర్ ను డ్రగ్స్ మరియు క్రైమ్స్ ప్రీవెన్షన్ సెల్ విభాగానికి తిరుపతి జిల్లా చైర్మన్ గా నియమిస్తున్నట్టు ఏపీ మరియు తెలంగాణ స్టేట్స్ చైర్మన్ తనకంటి వేణుగోపాల్‌రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వల్లూరి రాజశేఖర్ మాట్లాడుతూ యువత సమాజంలో భాద్యత గా నడుచుకోవాలని, వారి ప్రవర్తన కుటుంబానికి, సమాజానికి పేరు తెచ్చే విదంగా ఉండాలన్నారు.నేనుచేస్తున్నసేవాకార్యక్రమాలను గుర్తించి నన్ను క్రైమ్స్ ప్రీవెన్షన్ సెల్ జిల్లాచైర్మన్‌గా నియమించిన తాల్లూరి ప్రసన్నకుమార్,దాసరి నవీన్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

జై భీమ్ జై టిడిపి దళిత సమరభేరి జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఎర్రవారిపాలెం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు . ఆదేశాల మేరకు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు నాయకత్వంలో. చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు.చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గౌరవనీయులు శ్రీ పులివర్తి నాని ఆదేశానుసారం చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పులిచెర్ల మహేష్ గారి ఆధ్వర్యంలో.యర్ర వారి పాలెం మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లి పాగు నాగరాజా. మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి %జూ%. విశ్వనాథ్. నాయకత్వంలో. తిరుపతి నందు జరగబోయే దళిత సమరభేరి కార్యక్రమానికి. యర్ర వారి పాలెం మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పులిచెర్ల మహేష్ మీడియా సమావేశంలో మాట్లాడుతూదళితుల సమస్యలు. దళితులకు సంబంధించిన 27. రకాల స్కీములు రద్దు పరుచుట. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టాన్ని అమలు పరచుక పోవడం. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రద్దు. విదేశీ విద్య కార్యక్రమాన్ని నిలిపివేయడం. ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ల లోన్స్ నిలిపివేయడం. ఎన్ఎస్ఎఫ్‌డిసి లోన్స్ నిలిపివేయడం. భూమి కొనుగోలు పథకాన్ని రద్దు పంచడం. దళితులపై రాష్ట్రవ్యాప్తంగా దాడులు నిర్మూలించవలసిన ప్రభుత్వం చేతులెత్తేయడం. రాష్ట్రంలో ఎస్సీ కులాల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ఈ వైయస్సార్ సిపి ప్రభుత్వం. ఎస్సీలను ఆర్థికంగా. రాజకీ యంగా అనగదొక్కే కార్యక్రమాన్ని మొదలుపెట్టిందని. రాష్ట్రంలో దళితులను మర్డర్ చేసి డోర్ డెలివ రీ చేసే కార్యక్రమాలు మొదలుపెట్టిందని. మహిళలకు రక్షణ కరువైందని. అదేవిధ ంగా దళితులకు న్యాయం జరిగే వరకు. దళితులకు సంబంధించిన. న్యాయపరమైన హక్కులు. పథకాలు. స్కీములు దళితులకు .వారి జీవన ప్రమాణాలు మెరుగుపడే వరకు అన్ని విధాల న్యాయం జరిగే వరకు. తెలు గుదేశంపార్టీ .అండగా ఉంటుందని.ఎవరు కూడా భయపడవలసిన అవసరం లేదని . తెలియజే శారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాక

విశాలాంధ్ర - తిరుపతి: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.సమీర్ శర్మ ఈ నెల 24,25 తారీఖులలో జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల తేది 24న రాత్రి 8.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని తిరు మల వెళ్లి బస చేస్తారు. తేది 25న ఉదయం 6 గంటలకు తిరుమల శ్రీవారిని, 11.30 గంటలకు తిరుచా నూరు అమ్మవారిని దర్శించుకుని మద్యాహ్నం 1.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయం నుండి హైదరాబాదు తిరుగుప్రయాణం కానున్నారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.